# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:75 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | ఆదివారం, అక్టోబర్,18, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## పిల్లలకూ ఇంటర్నెట్ ప్రాథమిక హక్కు..

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** పిల్లలకు ఇంటర్నెట్ అందుబాటును పూర్తిగా నిరాకరించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇంటర్నెట్‌ను వినియోగించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఆర్టికల్ 19(1) ) కింద ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉందని పేర్కొంది. పిల్లల భద్రత పేరుతో వారిని పూర్తిగా ఇంటర్నెట్‌కు దూరం చేయడం సరికాదని తెలిపింది. పిల్లల రక్షణకు, వారి స్వేచ్ఛకు మధ్య వైరుధ్యం లేదని, రెండింటినీ కాపాడాల్సిన బాధ్యత ఉందని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.సోషల్ మీడియా వేదికలు, ఇతర ఆన్‌లైన్ సేవల్లో పిల్లలపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసే క్రమంలో ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. పొందే, ఇతరులతో పంచుకునే హక్కు కూడా ఇమిడి ఉందని వివరించింది.

## ఆత్మకూరును అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలప డమే లక్ష్యం

**| మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** మున్సి పాలిటీ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేసే కూటమి పార్టీ అభ్యర్థులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమావేశమయ్యారు. ఈరోజు(శనివారం) ఆత్మకూరు పట్టణంలో టీడీపీ పార్టీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం కూటమి అభ్యర్థులతో సమావేశమై మున్సిపల్ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. ఆత్మకూరు మున్సిపాలిటీకి కోట్లాది రూపాయల నిధులు కేటాయించామని అన్నారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి కంటే రెండేళ్లలో ఆత్మకూరులో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని తెలిపారు. ఆత్మకూరు అభివృద్ధిని వైసీపీ నాయకులు అడ్డుకున్నారని మంత్రి ఆరోపించారు. గతంలో వైసీపీ నేతలు ఆత్మకూరుకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు వ్యక్తిగత స్వార్థంతో పాలనను అస్తవ్యస్తం చేశారని మండిపడ్డారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నింటినీ కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తోంద న్నారు. ఆత్మకూరును అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలప డమే లక్ష్యమని స్పష్టం చేశారు. అధిష్ఠానం నిర్ణయం మేర కు ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిని ప్రకటి స్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

## "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం

**వాతావరణంలో ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయి**

- విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో 20,000 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- గతంలో చలిగా ఉండే అక్టోబర్‌లోనూ ఇప్పుడు ఎండల తీవ్రత

2 లో



| వాతావరణ మార్పుల వల్లే ఈ పరిస్థితి నెలకొందన్న భట్టి



## నీరు లేక.. బోటింగ్ సాగక!

- పలు ప్రాంతాల్లో పర్యాటకులకు అందని పడవ ప్రయాణం
- శ్రీశైలం-నాగార్జునసాగర్ మధ్యలో 525 అడుగుల నీటిమట్టం
- బోటు నడిచేందుకు 565 అడుగులకుపైగా ఉండాలంటున్న అధికారులు

**హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్:** దసరా సెలవుల నేపథ్యంలో గలగలపారే సెలయేరు నడుమ బోటు షికారు చేయాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్న నగరవాసులకు నిరాశే ఎదురవుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు భార్య, పిల్లలు,

## ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు

- టీడీపీ, వైసీపీలపై షర్మిల ఫైర్
- టీడీపీ, వైసీపీలది ప్రతీకార రాజకీయమన్న షర్మిల
- స్థానిక ఎన్నికల్లో హింస

2 లో



## బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడింది'

**| మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:** బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈరోజు(శనివారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీజేపీ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రతిసారీ విదేశీ

2 లో



## మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం

- డీజీపీ ఆనంద్
- ప్రైవేట్, వినోద కార్యక్రమాల్లో పాల్గొనడంపై ఆంక్షలు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:** మాదక ద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యా నించారు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతున్నా మని పేర్కొన్నారు. 2029 డిసెంబర్ 31వ తేదీలోగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అందుకోసం ఎన్నో కార్యక్రమాలు, వ్యూహాలను మనం చూడబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ హానికరమని.. ఇవి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు డీజీపీ పిలుపునిచ్చారు.

## పులివెందులలో రెచ్చిపోయిన వైకాపా..

**| అవినాష్ రెడ్డికి ఎస్పీ హెచ్చరిక**




**కడప, అమరావతి, ట్రైనెట్ న్యూస్:** పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు పులివెందుల నామినేషన్ కేంద్రం వద్దకు భారీగా మోహరించారు. ఈ నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించేందుకు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పులివెందులకు చేరుకున్నారు. నామినేషన్ల దాఖలుకు సమయం ముగిసినందున అక్కడి నుంచి వెళ్లిపోవాలని కడప ఎంపీకి ఎస్పీ సూచించారు. అంతేకాకుండా.. వెళ్లకపోతే అరెస్ట్ చేస్తామంటూ హెచ్చరించారు.

2 లో

## భూ యజమానులకు నోటీసులు ఇవ్వాలి

- తెలంగాణలో భూసమగ్ర సర్వేపై మంత్రి పొంగులేటి సమీక్ష..
- పలు కీలక ఆదేశాలు జారీ



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూసర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు భూ రీసర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సర్వేకు ముందు భూ యజమానులకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, గ్రామకంఠాల హద్దులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.'రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర సర్వేను చేపట్టింది. మూడు దశల్లో ఈ భూసర్వే కొనసాగుతుంది. వచ్చే నెలాఖరులోగా తొలిదశ సర్వే పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నాం. తొలి దశలో భాగంగా ఇప్పటికే 2,720 గ్రామాల్లో భూ రీసర్వే పూర్తి అయింది. సర్వేలో భాగంగా ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయిస్తున్నాం. అనంతరం ప్రతి సర్వేనెంబర్‌కు ప్రత్యేక భూదార్ ఐడీని కేటాయిస్తున్నాం. ఆధునిక సాంకేతికతతో భూముల కొలతలు తీసుకుని డిజిటల్ రూపంలో వివరాలను భద్రపరుస్తున్నాం. ఈ వివరాలన్నింటినీ భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తున్నాం. ఈ మేరకు భూయజమానులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం. పాలేరు నియోజకవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేస్తాం. కాగా, నేలకొండపల్లి మండలం కొంగరలో 665 ఎకరాల్లో వందశాతం రీసర్వే పూర్తి అయింది' అని మంత్రి పేర్కొన్నారు.

## మిత్రధర్మం పాటిస్తూ కలుపుకొని వెళ్లాలి

**| సీఎం చంద్రబాబు**



**అమరావతి,ట్రైనెట్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్. సోషల్ రీ ఇంజినీరింగ్ ద్వారా అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించా మన్నారు. క్షేత్రస్థాయిలో కూటమి నేతలు మిత్రధర్మం పాటిస్తూ కలుపుకొని వెళ్లాలని సూచించారు. తెదేపా నుంచి పోటీ చేసే 11 మేయర్ స్థానాలను 11 సామాజిక వర్గాలకు కేటాయించామన్నారు. 2024 ఎన్నికల ఫలితాలకు మించిన స్థాయిలో ఓట్ల శాతం పెరగాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫలితాలు సాధించాల్సిందేనని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలవాల్సిందేనన్నారు. "ప్రజాభిప్రాయం, కేడర్ అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని అభ్యర్థుల ఎంపిక చేపట్టాం. పలు చోట్ల సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వైకాపా వ్యవహరిస్తోంది. గొడ్డలి పార్టీ చర్యలను గమనిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలి. ఆ పార్టీ కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ఏవైనా అభ్యంతరాలుంటే అక్కడే పరిష్కరించుకోవాలి

- కేడర్ కేటాయింపు వివాదంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై హైకోర్టు అసహనం
- 'స్టేటస్‌కో'..మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపునకు నిరాకరణ
- 29లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులకు స్పష్టం




| లేనిపక్షంలో రూ.25 వేల చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరిక

# నీరు లేక.. బోటింగ్ సాగక!

మొదటి పేజీ తరువాయి

బంధువులతో కలిసి వెళ్లి లాహిరి లాహిరి లాహిరి.. అంటూ సరదాగా బోటులో తిరిగివద్దామని భావించిన వారికి ఆయా ప్రాంతాల్లోని జలాశయాల్లో తగ్గిన నీటిమట్టాలు ఇంటికే పరిమితం చేస్తున్నాయి. నీటి ప్రవాహం పెరిగిన తర్వాత మాత్రమే బోటు ప్రయాణానికి రావాలని సూచిస్తున్నాయి. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్, దుర్గం చెరువు, జూపార్కులోని మీరాలం ట్యాంక్, సరూర్‌నగర్‌తోపాటు వరంగల్ భద్రకాళి గుడి, రామప్ప, లక్నవరం, కరీంనగర్, శ్రీశైలం, నాగార్జునసాగర్, నిజామాబాద్, కోహీల్‌సాగర్, సోమశిల, తదితర ప్రాంతాల్లో మొత్తం 25 బోటింగ్ యూనిట్లు నడుస్తున్నాయి. హుస్సేన్‌సాగర్, దుర్గంచెరువు లాంటి యూనిట్లలో ప్రతిరోజు 500-1000 మంది వరకు పర్యాటకులు బోటింగ్ చేస్తుండగా.. మరికొన్ని చోట్ల 500లోపు సందర్శిస్తున్నారు. కాగా, శ్రీశైలం-నాగార్జునసాగర్, శ్రీశైలం-సోమశిల లాంటి యాత్రలకు ప్రతిరోజు రెండువైపు 200 మంది వరకు పర్యటిస్తున్నారు.



### 'ఎల్‌నినో'తో టూర్లకు బ్రేక్..!

ఏటా వర్షాకాలంలో జూలై నుంచి మొదలుకుని జనవరి వరకు తెలంగాణ పర్యాటకశాఖ అధికారులు క్రూయిజ్ బోటు ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొస్తుంటారు. ఇందులో కొన్ని హైదరాబాద్ నుంచి బస్సు, బోటుతో కలిపి, మరికొన్ని వన్‌వే బోటు యాత్రలను నిర్వహిస్తుంటారు. అయితే ఎల్‌నినో ప్రభావంతో ప్రధాన బోటింగ్ యూనిట్ల వద్ద నీటి మట్టాలు తగ్గాయి. దీంతో టూరిజం డెవల్‌పమెంట్ కార్పొరేషన్ అధికారులు చాలా చోట్ల టూర్లకు బ్రేక్ వేశారు. ఉదాహరణకు శ్రీశైలం-నాగార్జునసాగర్‌ను ప్రతి ఏటా ఆగస్టు నుంచి జనవరి, ఫిబ్రవరి వరకు ఎక్కువగా నడిపిస్తుంటారు. అప్పుడు రెండు మార్గాల మధ్య నీటి మట్టాలు 565 అడుగులకుపైగా ఉంటుంది. దీంతో పడవ ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా సాఫీగా సాగుతోంది. అయితే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం 525 అడుగులు మాత్రమే ఉండడంతో బోటు టూర్‌ను నిలిపివేశారు.

### మళ్లీ వర్షాలు వస్తేనే..!

ఎల్‌నినో ప్రభావం పర్యాటకయాత్రలపై కూడా తీవ్రంగా పడుతుంది. వాస్తవంగా నగర టూరిజంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న బోటింగ్ యూనిట్ల ద్వారా తెలంగాణ పర్యాటకశాఖకు ఏటా తగిన ఆదాయం సమకూరుతోంది. ఈసారి నీటిమట్టాలు తగ్గిపోవడంతో ఇబ్బందికరంగా మారింది. రోజువారీ పనిలేని సిబ్బందిని ఇతర చోటకు డిప్యూటేషన్ వేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో వారు కాలక్షేపం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే కొత్తగా మరికొందరిని విధుల్లోకి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

గోదావరిలో నీటిమట్టాలు ఎక్కువగా ఉండడంతో ఏపీ ప్రభుత్వం రాజమండ్రి నుంచి భద్రాచలం వరకు పాపికొండలు యాత్రను కొద్ది రోజులుగా నిర్వహిస్తుంది. అయితే కొన్నేళ్ల నుంచి తెలంగాణ ప్రభుత్వం ఈ టూర్‌ను పట్టించుకోకపోవడంతో పర్యాటకులు పాపికొండలు పర్యటనకు దూరంగా ఉండాల్సి వస్తోంది.

# ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

- ఎన్నికల సంఘం, పోలీసుల తీరుపై ప్రశ్నలు
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

అమరావతి, ట్రైనెట్ న్యూస్: టీడీపీ, వైసీపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ, ప్రతీకారాలతో రతనాల సీమను రక్తసీమగా మారుస్తున్నాయని ఆరోపించారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మరో 'సౌత్ బీహార్'గా మార్చే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలపై సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాయచోటి, పుంగనూరులో జరిగిన ఘర్షణలు రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఆందోళనకరమైన పరిణామాలని షర్మిల అన్నారు. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలను ఘర్షణలు, దాడులతో రణరంగంగా మారుస్తున్నారని విమర్శించారు. "కూటమిది నిజంగా పవిత్ర పాలనే అయితే దాడులు ఎందుకు? బలవంతపు ఏకగ్రీవాలు ఎందుకు? నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమెందుకు?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నాడు వైసీపీ హయాంలో హింసాకాండ జరిగితే, నేడు టీడీపీ హయాంలో అంతకుమించిన ఘోరాలు జరుగుతున్నాయని ఆమె పోల్చారు. నామినేషన్ కేంద్రాల వద్ద గూండాలు స్వైరవిహారం చేస్తుంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోందని, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారని షర్మిల నిలదీశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ సాగిస్తున్న ఈ దౌర్జన్య వైఖరిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు రాజకీయాలకు, రక్తపాతానికి తావులేదని, అభివృద్ధి కోసం పోటీ పడాలి కానీ భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆమె పలు డిమాండ్లు చేశారు. స్థానిక ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నామినేషన్ వేసేలా చూడాలని, బలవంతపు ఏకగ్రీవాలను అడ్డుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగ కావాలి కానీ, పగలు ప్రతీకారాలకు వేదిక కాకూడదని ఆమె పేర్కొన్నారు.

# బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడింది'

మొదటి పేజీ తరువాయి

పార్టీ నేతలపైనే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఎన్నిక పక్రియ నిబంధనలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎందుకు మార్చారని, కమిటీలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఎందుకు తొలగించారని పీసీసీ చీఫ్ నిలదీశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ ఎన్నికైన రోజే ప్రమాదాన్ని గురించి రాహుల్ గాంధీ హెచ్చరించారని గుర్తుచేశారు. 'మీరు ప్రజల మద్దతుతో గెలవలేరు.. అందుకే ఓటు దొంగతనానికి పాల్పడ్డారు' అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు. పెద్ద రాష్ట్రాలలో ఓట్ల దొంగతనం ఎక్కువగా జరుగుతోందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సీపీఎం మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామని మహేశ్ తెలిపారు.

# ఏవైనా అభ్యంతరాలుంటే అక్కడే పరిష్కరించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్: తెలంగాణ, ఏపీ మధ్య వైద్య ఉద్యోగుల కేడర్ కేటాయింపు వివాదంలో డాక్టర్ ఐ.శ్రీలక్ష్మీ, డాక్టర్ రత్నం ఆండాళ్ దాఖలు చేసిన పిటిషన్లపై 'స్టేటస్‌కో'మధ్యంతర ఉత్తర్వులను పొడిగించేందుకు హైకోర్టు నిరాకరించింది. కేడర్ కేటాయింపు ప్రధాన పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున, పిటిషనర్లకు ఏవైనా అభ్యంతరాలుంటే అక్కడే పరిష్కరించుకోవాలని స్పష్టం చేసింది. తాజా పిటిషన్లలో ప్రతివాదులు ఈ నెల 29లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. గడువులోగా కౌంటర్లు దాఖలు చేయకపోతే రోజుకు రూ.25 వేల చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో వైద్య విద్యాశాఖ ఉద్యోగుల కేటాయింపునకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 2016, జనవరి 25న జారీ చేసిన తాత్కాలిక కేటాయింపు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. 2016లో దాఖలు చేసిన పిటిషన్లపై తొలుత డివిజన్ బెంచ్ మధ్యంతర స్టే ఇచ్చి?చంది. 2022లో ఆ రిట్ పిటిషన్లను కొట్టివేయడంతో పలువురు ఉద్యోగులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్లు సుప్రీంకోర్టులో విచారణలో ఉండగానే.. గతనెల పిటిషనర్లకు రిలీవ్ ఆర్డర్లు జారీ చేశారు. హనుమకొండ జీఎంహెచ్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో డిప్యుటేషన్‌పై ఉన్న తనను ఆంధ్రప్రదేశ్‌కు రిలీవ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ప్రొఫెసర్ రత్నం ఆండాళ్, మహేశ్వరం ప్రభుత్వ వైద్య కళాశాలలో పాథాలజీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న తనను రిలీవ్ చేయడంపై ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలక్ష్మి హైకోర్టులో పిటిషన్ వేశారు. తొలుత విచారణ చేపట్టిన ధర్మాసనం.. రిలీవ్ ఉత్తర్వులపై స్టేటస్ కో విధించింది. ఈ పిటిషన్లపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ సుజన కళాసికం ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ చేపట్టింది.




### మధ్యంతర ఉత్తర్వులు పొడిగించలేం

ఉదయం విచారణ సందర్భంగా కేడర్ కేటాయింపు వివాదంలో రాష్ట్ర అధికారుల తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలు, కేంద్ర ప్రభుత్వ వైఖరిని పరిగణనలోకి తీసుకోకుండా ఉద్యోగులను మరో రాష్ట్రానికి వెళ్లాలని ఎలా ఆదేశిస్తారని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు 2025 ఏప్రిల్ 24న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం తెలంగాణ ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించిందని గుర్తుచేసింది. ఆ వినతులపై ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం తీసుకుంది? ఆ నిర్ణయాన్ని సుప్రీంకోర్టుకు ఎప్పుడు తెలియజేసింది? అనే వివరాలను మధ్యాహ్నం 2.15 గంటలకు సమర్పించాలని ఆదేశించింది. పూర్తి వివరాలు సమర్పించకపోతే సాయంత్రం 4.15 గంటలకు వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కోర్టుకు హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించింది. అవసరమైతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హాజరును కూడా ఆదేశిస్తామని తెలిపింది. మధ్యాహ్నం న్యాయవాదుల వాదనలు విన్న ధర్మాసనం.. ప్రధాన వివాదం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున ప్రస్తుత రిట్ పిటిషన్లలో స్టేటస్‌కో ఇస్తూ మరో ధర్మాసనం ఇచ్చి?చన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించేందుకు తాము మొగ్గు చూపడం లేదని స్పష్టం చేసింది.

# సీజేపీ నిరసన వేళ డీఎంకే కీలక భేటీ.. మూడో కూటమి దిశగా అడుగులు.!

అమరావతి, ట్రైనెట్ న్యూస్: దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)కు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో డీఎంకే కీలక సమావేశానికి సిద్ధమైంది. ఆ పార్టీ అధినేత, తమిళనాడు మాజీ సీఎం ఎంకే.స్టాలిన్ అధ్యక్షతన నేడు(శనివారం) చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎంపీలు భేటీ కానున్నారు. ఇందులో 'సర్', నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు సహా భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. 'సర్' వ్యతిరేక పోరాటంలో భాగంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి ప్రత్యామ్నాయంగా మరో కూటమి ఏర్పాటు దిశగా డీఎంకే ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా.. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ)తో పాటు పలు ప్రాంతీయ పార్టీల నేతలను సంప్రదించినట్లు తెలుస్తోంది. తమిళనాడులో కాంగ్రెస్‌తో సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో డీఎంకే కొత్త రాజకీయ సమీకరణాలపై దృష్టి సారించిందని, అయితే ఇవి ఇంకా చర్చల దశలోనే ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. ఎన్నికల కమిషన్ తీరుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న సీజేపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు స్టాలిన్. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆచూకీ వెల్లడించకుండా నిర్బంధించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. శాంతియుత నిరసనలను అణచివేసే ప్రయత్నాలు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తాయని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాగా.. గతంలో ఇతర సీజేపీ నాయకుల నిర్బంధంపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

# "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం,

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పులివెందులలో రెచ్చిపోయిన వైకాపా..

మొదటి పేజీ తరువాయి

ఎస్పీ హెచ్చరికల నేపథ్యంలో వైసీపీ శ్రేణులను ఎంపీ అవినాష్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. అనంతరం ఎంపీ కూడా వెళ్లిపోయారు. కాగా.. పులివెందులలో నామినేషన్ కేంద్రం వద్ద టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నామినేషన్ల కోసం వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న టీడీపీ శ్రేణులను ముందుగా అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో ఘర్షణ చెలరేగింది. దీంతో ఇరువర్గాలు పరస్పరం రాళ్లతో దాడులు చేసుకున్నాయి. ఈ క్రమంలో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. చివరకు పరిస్థితిని అదుపు చేసేందుకు గాల్లో కాల్పులు జరిపారు. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఒక్కసారిగా గొడవ జరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# డబుల్ డెక్కర్ బస్సులు రోడ్డెక్కడం లేదు

- టూరిజానికి అప్పగించిన హెచ్ఎండీఏ
- నిర్వహణ చేపట్టడంలో పర్యాటక శాఖ విఫలం

హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్: గ్రేటర్ హైదరాబాద్‌లోని డబుల్ డెక్కర్ బస్సులు నిలిచిపోయాయి. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఎంతో మంది సందర్శకులకు ఉపయోగపడిన ఈ బస్సులు షెడ్‌కు పరిమితమయ్యాయి. గత నెల పర్యాటక దినోత్సవం నుంచి నిర్వహణ చేపడుతామని ప్రకటించిన టూరిజం డిపార్ట్‌మెంట్ ఆ దిశగా చర్యలు చేపట్టడంలో విఫలమైంది. దాంతో నెల రోజులుగా డబుల్ డెక్కర్ బస్సులు రోడ్డెక్కడం లేదు. పండుగ సెలవుల్లో నగరాన్ని సందర్శించేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా హుస్సేన్‌సాగర్ చుట్టూ డబుల్ డెక్కర్ బస్సులు తప్పా.. మిగతావి తిరగవు. వాటిని కూడా నిలిపివేయడంతో రవాణా మార్గాలు లేక సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు.

### రూ.12.96కోట్ల వ్యయంతో..

చారిత్రక నేపథ్యం కలిగిన మహా నగరంలో డబుల్ డెక్కర్ బస్సులకు ప్రాధాన్యత ఉన్నది. నిజాం కాలం నుంచి 2013 వరకు ఇవి అందుబాటులో ఉండేవి. పాత వాటికి పర్మిట్ తీరడంతో నాలుగేళ్ల క్రితం హెచ్ఎండీఏ ఆరు ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్సులను తీసుకొచ్చింది. ఒక్కో బస్సుకు రూ.2.16కోట్ల చొప్పున మొత్తం రూ.12.96కోట్ల మేర వెచ్చించింది. ఆ బస్సుల నిర్వహణను ఏడేళ్ల పాటు విక్రయించిన సంస్థయే చేపట్టనుంది. ఒక్కో బస్సులో డ్రైవర్‌తో పాటు 65మంది ప్రయాణికులు కూర్చునే సామర్థ్యం ఉన్నది.



నగరంలోని పర్యాటక స్థలాలైనా ట్యాంక్‌బండ్, అసెంబ్లీ, పబ్లిక్ గార్డెన్, నాంపల్లి రైల్వేస్టేషన్, మోజాంజాహీ మార్కెట్, ఎంజీబీఎస్, ఉస్మానియా హాస్పిటల్, చార్మినార్, మక్కా మసీదు, ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు బస్సులు నడిచేవి. ఐటీ కారిడార్, సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాల సందర్శనకు వీలుగా డబుల్ డెక్కర్ బస్సులను మూడు మార్గాల్లో తిప్పేవారు. వీటిలో ప్రయాణికులు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించారు. హెచ్ఎండీఏ నిర్వహణలో మెరుగ్గానే డబుల్ డెక్కర్ బస్సులు నడిచాయి.

### శాఖకు అప్పగించడంతో..

డబుల్ డెక్కర్ బస్సులు హుస్సేన్‌సాగర్ తీరాన గల సంజీవయ్య పార్కు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక షెడ్‌లో ఉంటాయి. అక్కడే చార్జింగ్ పెడతారు. వీటి నిర్వహణను ఇటీవల హెచ్ఎండీఏ నుంచి టూరిజం శాఖ తీసుకున్నది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని గత నెల 27 నుంచి హెచ్ఎండీఏకు చెందిన ఆరు డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని టూరిజం శాఖ అధికారులు ప్రకటించారు. డబుల్ డెక్కర్ బస్సులకు ప్రస్తుతమున్న ఎరుపు రంగును మార్పు చేసి హైదరాబాద్ మహా నగర అందాల స్టిక్కర్లు అంటించారు. హైదరాబాద్ పర్యాటక విశిష్టతను తెలియజేసేవిధంగా తీర్చిదిద్దారు. కానీ వరల్డ్ టూరిజం డే రోజున బస్సులను రోడ్లపైకి తీసుకొచ్చి పర్యాటకులను అలరిస్తాయనుకుంటే ఒక్కటీ రోడ్డెక్కలేదు. సంజీవయ్య పార్కు వద్ద షెడ్‌లోనే డబుల్ డెక్కర్ బస్సులు పరిమితమయ్యాయి.

# రెడ్ బుక్ వర్సెస్ రప్ప రప్ప రాజకీయం నడుస్తోంది

**విజయసాయిరెడ్డి**



అమరావతి, ట్రైనెట్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీల మధ్య పౌర యుద్ధం (సివిల్ వార్) నడుస్తోందని, రెండు కుటుంబాలు పోషిస్తున్న ఫ్యాక్షన్ల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. గత రెండు రోజులుగా పుంగనూరు, రాయచోటి, తాడిపత్రి, ఆళ్లగడ్డ వంటి పట్టణాల్లో జరుగుతున్న హింసాత్మక ఘటనలను విజయసాయిరెడ్డి తన పోస్టులో ప్రస్తావించారు. "రెడ్ బుక్ వర్సెస్ రప్ప రప్ప రాజకీయం నడుస్తోంది. చంద్రబాబు, జగన్ కుటుంబాల మధ్య, ఆ రెండు కుల, మైనారిటీ కుటుంబాలు పోషిస్తున్న ఫ్యాక్షన్ల మధ్య ఓ సివిల్ వార్ నడుస్తోంది" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రత లు ఎంత దారుణంగా ఉన్నాయో ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు. కర్రలు, కత్తులు, గూండాలు, బౌన్సర్లు, నామినేషన్లు చించివేయడం, జీపులతో ఢీకొట్టడం, నెత్తురోడేలా దాడులు చేసుకోవడం వంటి దృశ్యాలు దేశవ్యాప్తంగా రాష్ట్ర పరువును తీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అరాచకం కొనసాగితే, 2029 నాటి సాధారణ ఎన్నికల్లో ఈ పార్టీలు నేరుగా బందిపోట్లకు, హత్యలు, మానభంగాలు, దొంగతనాల చరిత్ర ఉన్నవారికే టికెట్లు ఇచ్చే పరిస్థితి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

త్రినేట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం, అక్టోబర్,18, 2026
www.trinetnews.com

# బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడింది'..
## -టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, త్రినేట్ న్యూస్,**
అక్టోబర్ 17: బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీజేపీ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రతిసారీ విదేశీ శక్తులను తెరపైకి తెస్తోందని మండిపడ్డారు. చైనా భూ ఆక్రమణపై మాట్లాడే దమ్ము మోదీకి లేదన్నారు. రోహింగ్యాల పేరుతో దేశ ప్రజల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. దొరికితే దొంగ అన్నట్లుంది బీజేపీ తీరు అంటూ మండిపడ్డారు. ఈడీ దాడులు కేవలం ప్రతిపక్ష పార్టీ నేతలపైనే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఎన్నిక పక్రియ నిబంధనలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎందుకు మార్చారని, కమిటీలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఎందుకు తొలగించారని పీసీసీ చీఫ్ నిలదీశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ ఎన్నికైన రోజే ప్రమాదాన్ని గురించి రాహుల్ గాంధీ హెచ్చరించారని గుర్తుచేశారు. 'మీరు ప్రజల మద్దతుతో గెలవలేరు.. అందుకే ఓటు దొంగతనానికి పాల్పడ్డారు' అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు. పెద్ద రాష్ట్రాలలో ఓట్ల దొంగతనం ఎక్కువగా జరుగుతోందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సీపీఎం మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామని మహేశ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌తో సీపీఎం కలిసి పనిచేస్తోందని చెప్పారు. నేటి సీపీఎం పొలిట్‌బ్యూరో మీటింగ్ తర్వాత వారి నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తారన్నారు. ఇండియా కూటమిలోని అన్ని పార్టీల మద్దతు కూడగడతామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కార్వార్ నౌకా స్థావరంలో 'సీబర్డ్' మౌలిక వసతుల ప్రారంభం

**రక్షణ పౌర సిబ్బందికి 300 నివాస గృహాలు**
**వైద్య, రవాణా, వ్యర్థాల నిర్వహణ సదుపాయాల విస్తరణ**

**న్యూఢిల్లీ, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 17:**
కర్ణాటకలోని కార్వార్ నౌకా స్థావరంలో ప్రాజెక్ట్ సీబర్డ్ రెండో దశ--ఏలో భాగంగా నిర్మించిన పలు మౌలిక వసతులను పశ్చిమ నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ అక్టోబర్ 15న ప్రారంభించారు. కార్యక్రమంలో సీబర్డ్ డైరెక్టర్ జనరల్ వైస్ అడ్మిరల్ వివేక్ దహియా, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.
భారత నౌకాదళంలో పనిచేస్తున్న రక్షణ పౌర సిబ్బంది కోసం ఐదు టవర్లలో నిర్మించిన 300 నివాస గృహాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఐఎన్‌హెచ్ఎస్ పతంజలి ఆసుపత్రి సామర్థ్యాన్ని 409 పడకలకు విస్తరించే కార్యక్రమంలో భాగంగా స్టేషన్ హెల్త్ ఆర్గనైజేషన్ సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సదుపాయాలకు అనుబంధంగా రెండు లక్షల లీటర్ల సామర్థ్యంతో కొండపై నిర్మించిన నీటి జలాశయం, మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు.
నౌకా స్థావరంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఆధునిక సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు వరుసల్లో వాహనాల రాకపోకలకు వీలుగా ప్రవేశ ద్వారం, వంతెన మౌలిక వసతులను అందుబాటులోకి తెచ్చారు. పాదచారులు, సైకిళ్ల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేశారు.



ప్రాజెక్ట్ సీబర్డ్ రెండో దశ--ఏ పరిధిలో సైనిక, పౌర అవసరాలకు ఉపయోగపడే నౌకాదళ వైమానిక స్థావరం, పూర్తిస్థాయి నేవల్ డాక్‌యార్డు, నౌకలు, విమానాలకు అవసరమైన సరఫరా, నిర్వహణ సదుపాయాల నిర్మాణం కొనసాగుతోంది. సుమారు 10 వేల మంది సైనిక, పౌర సిబ్బంది, వారి కుటుంబాలకు వసతి కల్పించే ఈ స్థావరం ఉత్తర కన్నడ ప్రాంత ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమలు, పర్యాటక రంగాల అభివృద్ధికి తోడ్పడనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి.
కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రాజెక్టును చేపడుతున్నారు. పూర్తయిన తర్వాత ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ పొందేలా రూపకల్పన చేశారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 90 శాతానికి పైగా నిర్మాణ సామగ్రి, పరికరాలను దేశీయంగా సమకూరుస్తున్నారు.

# ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు
## సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 17:**
సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజలకు, ప్రత్యేకించి ఆడబిడ్డలకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక, ప్రకృతి, ఆడబిడ్డల ఆరాధనకు బతుకమ్మ పండగ నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ప్రకృతి, పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు మన తెలంగాణ అని చెప్పారు. తీరొక్క పూలతో చేసిన, ఘనమైన బతుకమ్మలతో ఆడ బిడ్డలందరూ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ పూల పండుగ ప్రతి ఇంటా ఆనందాల పూలవాన కురిపించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని, తెలంగాణ సంస్కృతి వైభవం తరతరాల పాటు నిలవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.
ఈ పండుగ ప్రజల సాంస్కృతిక వైభవం, మహిళల ఐక్యతను చాటి చెప్పడంతో పాటు, అనేక సామాజిక అంశాలతో నిండి ఉందన్నారు. రాష్ట్ర మంతా బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం హర్షణీయమని అన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం అందజేస్తూ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

# రోషన్ దౌలా కాలనీలో ఉచిత వైద్య శిబిరం 150 మందికి పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ

**బాలాపూర్, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 17:**
జనహిత సేవా ట్రస్ట్, ఆశ్రిత, రెయిన్‌బో హోమ్, కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలాపూర్‌లోని రోషన్ దౌలా కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాలాపూర్ ఎస్ఐ మహమ్మద్ సోహైల్ శిబిరాన్ని ప్రారంభించారు. పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి వైద్యులు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సలహాలతో పాటు మందులు అందజేశారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్ ఒంటినొప్పులతో బాధపడుతున్న వారికి వ్యాయామ పద్ధతులను వివరించి, ప్రదర్శించారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు మల్లోజు రవి, కార్యదర్శి డి. ప్రకాష్, కోశాధికారి జె. శివకుమార్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధి నర్సింహమూర్తి, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ



వ్యవస్థాపక కార్యదర్శి ఎస్. నాగరాజు, ప్రోగ్రాం మేనేజర్ వి. పర్వతాలు, సిబ్బంది హేమలత, అనిత, జమున, వీరబాబు, శివమ్మ, అంగన్‌వాడీ టీచర్ రాధిక, జనహిత క్యాంపు కోఆర్డినేటర్ బి. నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

# ఖేత్ బచావో అభియాన్'పై కేంద్ర మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి తుమ్మల
## తెలంగాణలో 315 మండలాల్లో కరువు పరిస్థితులు.. కేంద్రం తక్షణ సహాయం అందించాలి

**-సూక్ష్మ సేద్యం, మధ్యంతర పంటల విత్తనాలకు ప్రత్యేక అదనపు బడ్జెట్ కేటాయించాలి**
**-మొక్కజొన్న, జొన్న సహా అన్ని ప్రధాన పంటలకు 100 శాతం కనీస మద్దతు ధర కల్పించాలి**
**-ధరల మద్దతు పథకం కింద 25 శాతం కొనుగోలు పరిమితిని తొలగించాలి**
**-ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించాలి**
**-వ్యవసాయ కూలీలకు ఉపాధి, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**హైదరాబాద్, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 17:**
కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షతన శనివారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కూడా ఈ ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని 22 అక్టోబర్ నుండి 30 నవంబర్ వరకు నిర్వహిస్తామని, దీనికి గాను అఖిల భారత వ్యవసాయ సంస్థలు, విశ్వ విద్యాలయాల సిబ్బంది సహకారంతో వీటిని గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలోని 315 మండలాల్లో కరువు తరహా పరిస్థితులు నెలకొంటున్నాయని మంత్రి తెలిపారు. పంటల పరిస్థితిని అంచనా వేయడం, అందుబాటులో ఉన్న నీటిని సంరక్షించడం, పంటలు కోతకు వచ్చే వరకు వాటిని



కాపాడేందుకు అవసరమైన సాగునీరు, విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సూక్ష్మ సేద్యానికి, మధ్యంతర కాలంలో సాగు చేసే పంటలకు అవసరమైన విత్తనాల కోసం ప్రత్యేకంగా అదనపు బడ్జెట్ కేటాయించాలని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వాతావరణ పరిస్థితుల వల్ల రైతులకు ఎదురయ్యే నష్టాలను తగ్గించేందుకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఎరువుల ధరలు, సబ్సిడీల అంశాన్ని ప్రస్తావిస్తూ యూరియాపై అధిక సబ్సిడీ కారణంగా ఇతర ఎరువులతో పోలిస్తే దాని ధర తక్కువగా ఉందని, దీనివల్ల యూరియా అధిక వినియోగం పెరిగి నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని మంత్రి తెలిపారు. రైతులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించి, ఎరువుల సమతుల్య వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు.
రైతులు పంటల మార్పిడికి ముందుకు రావాలంటే పండించిన పంటలకు కనీస మద్దతు ధరపై కొనుగోలు భరోసా కల్పించడం అత్యంత ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు సహా అన్ని ప్రధాన పంటలను కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై 100 శాతం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ధరల మద్దతు పథకం (గూూ) కింద ప్రస్తుతం అమలులో ఉన్న 25 శాతం కొనుగోలు పరిమితిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కరువు పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. వీబీ --జీ రామ్ జీ పథకం కింద నిధుల కేటాయింపును పెంచడంతో పాటు వ్యవసాయానికి సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణం, నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి పనులను ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు కేవలం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే సరిపోదని, వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడంతో పాటు పండించిన పంటలకు మార్కెట్‌లో కొనుగోలు భరోసా కల్పించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మూడు దశల్లో సమగ్ర భూసర్వే
## 285 గ్రామాల్లో సర్వే పూర్తి.. అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ

**-వచ్చేనెల చివరినాటికి మొదటి దశ పూర్తికి సన్నాహాలు**
**-మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు**
**-పాలేరు నియోజకవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ**
**-రెవెన్యూ అధికారుల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖహైదరాబాద్, త్రినేట్ న్యూస్, అక్టోబర్ 17:**
రాష్ట్రంలో భూ సమస్యలు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయించి, భూ యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను మూడు దశల్లో పూర్తి చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 285 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఇప్పటికే ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని పేర్కొన్నారు. భూ సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సంతృప్తే ప్రాధాన్యంగా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ సమస్యలు లేని తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ అధికారులతో భూ సర్వే పురోగతిపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలకు గానూ తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి, నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా కలుపుకొని మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 285 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది అతని జీవనాధారమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ యాజమాన్య హక్కులపై స్పష్టత తీసుకురావడంతో పాటు తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు పరిష్కారం చూపడంలో సమగ్ర రీసర్వే కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, సర్వే నంబర్ల ఉపవిభాగాలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకోవడం వంటి కారణాలతో భూముల అసలు హద్దులపై స్పష్టత కొరవడిందన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయ పద్ధతుల్లో సమగ్ర రీసర్వే చేపడుతున్నట్లు వివరించారు.
గతంలో భూముల కొలతలకు ఉపయోగించిన గొలుసులు, కర్రలు, క్రాస్‌స్టాఫ్, మెజరింగ్ టేపుల వంటి సంప్రదాయ పరికరాలకు స్వస్తి పలుకుతూ డీజీపీఎస్, రోవర్లు, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా భూముల కొలతల్లో కచ్చితత్వం పెరగడంతో పాటు సర్వే వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరిచి, భవిష్యత్తులో సరిహద్దులపై వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అవసరమైన సాంకేతిక పరికరాలను సమకూరుస్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశామని, అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని వెల్లడించారు. రోవర్ల వినియోగంతో భూముల సర్వేను వేగంగా, కచ్చితత్వంతో నిర్వహించేందుకు వీలవుతుందని చెప్పారు.
రీసర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా భూదార్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సర్వే సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2 కోట్ల 29 లక్షలకు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందని తెలిపారు.
త్వరలో పాలేరులో భూదార్ పట్టాల పంపిణీ
రీసర్వే ద్వారా ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక సర్వే పటాలు సిద్ధమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా భూ యాజమాన్య హక్కులపై స్పష్టత పెరగడంతో పాటు భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల సమయంలో ఎదురయ్యే సమస్యలను తగ్గించేందుకు వీలవుతుందన్నారు.
తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని నేలకొండపల్లి మండలం కొంగర గ్రామ పరిధిలో ఉన్న మొత్తం 665 ఎకరాలలో వందశాతం రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.
భూ రీసర్వేలో అధికారులు తప్పనిసరిగా అనుసరించాల్సిన విధానాలపై మంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో సర్వే నిర్వహించేందుకు వెళ్లే ముందు సంబంధిత పట్టాదారులకు విధిగా ముందస్తు నోటీసులు ఇవ్వాలని సూచించారు. సర్వే నిర్వహించే విషయం భూయజమానులకు ముందుగానే తెలియజేయడం ద్వారా వారు అందుబాటులో ఉండి తమ భూముల హద్దులను నిర్ధారించుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. సర్వేకు ఒకటి రెండు రోజుల ముందు ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా చాటింపు చేయాలని సూచించారు. అదేవిధంగా, గ్రామాల్లోని ప్రభుత్వ భూములకు స్పష్టమైన మార్కింగ్ చేయాలని, గ్రామకంఠం హద్దులను నిర్ధారించిన తర్వాతే సర్వే చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామకంఠం పరిధులవిషయంలోఎలాంటిగందరగోళానికితావు లేకుండా క్షేత్రస్థాయిలో స్పష్టత తీసుకురావాలని సూచించారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ యజమానుల అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి, పరిశీలించి పరిష్కరించాలని మంత్రి తెలిపారు. సర్వే ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూ రీసర్వేను అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా భావించకుండా, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అత్యంత కీలక బాధ్యతగా గుర్తించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేసి రీసర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సర్వే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భూ యజమానులు సంతృప్తి చెందేలా ప్రతి చర్య చేపట్టాలని స్పష్టం చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజా కోణంలోనే ఆలోచించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు.

## వినడంలో వివేకం, నమ్మడంలో విచక్షణ

## విన్నవన్నీ నిజాలు కాకపోవచ్చు.. వివేచనతో ఆలోచించు.




"మీ ఇద్దరి మధ్య గొడవై తను పుట్టింటికి వెళ్లిన ఈ పది రోజుల నుండి ఒక్కసారైనా నీకు ఫోన్ చేసిందా? తనకు నీ మీద అసలు ప్రేమ ఉందా?" అని అడిగింది తల్లి అతనితో. "మీ ఆవిడను మొన్న ఒక హాస్పటల్లో చూశాను. అబార్షన్ చేయించుకోవడానికి వచ్చినట్టుంది. మీకు పుట్టబోయే ఆ బిడ్డ తనకు అవసరం లేదేమో?" అని చెప్పాడు స్నేహితుడు అతనితో.

"మీ ఆవిడ, నేను చిన్నప్పటినుండి ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నాం. అప్పటి నుండే తను ఇతరులను పట్టించుకునేది కాదు. అందరితో గౌరవం లేకుండా మాట్లాడేది." అని చెప్పింది స్నేహితురాలు అతనితో. " ఆమె నీకు ఎలా నచ్చింది అసలు? పెళ్లి చూపుల నాడే వద్దని చెప్పాలనుకున్నా. కానీ నువ్వు ఏమనుకుంటావో అని చెప్పలేకపోయా. ఇలా అవుతుందని నేను ముందే ఊహించా" అని దగ్గరి బంధువు ఒకతను చెప్పాడు అతనితో.ఈ మాటలు అన్నీ విన్న అతను ఇక ఆమెతో ఉండలేననే నిర్ణయానికి వచ్చి, విడాకుల కొరకు లాయర్ ను సంప్రదించాడు. ఆ లాయర్ గారు అతడి భార్యను కూడా పిలిపించి, తన భర్త చెప్పిన విషయాలు ఆమెకి వివరించి, అసలేం జరిగింది అని అడిగాడు. వాటన్నిటికీ ఆమె ఇలా సమాధానం ఇచ్చింది.

"చిన్నతనంలో తనతో పాఠశాలలో కలిసి చదివిన స్నేహితురాలు కన్నా నేను ఎక్కువ మార్కులు సాధించేదాన్ని అని నామీద అసూయ పెంచుకొని నాకు దూరమైంది. నా భర్తతో మనస్పర్ధలు వచ్చి మా తల్లిదండ్రులతో ఉన్న సమయంలో హఠాత్తుగా మా నాన్నగారికి గుండె నొప్పి రావడంతో హాస్పిటల్లో చేర్పించాము. రెండు స్టంట్స్ కూడా వేశారు. ఒక వారం రోజులు హాస్పటల్లోనే ఉండాల్సిన పరిస్థితి. ఈ సమయంలో నా భర్తకు ఫోన్ చేస్తే డబ్బు సహాయం కోసం ఫోన్ చేశా అని అపార్థం చేసుకుంటారేమోనని తనకి ఫోన్ చేయలేకపోయాను." అని చెప్పింది.

ఈ సమాధానాలు విన్న భర్త నోట మాట రాలేదు. తనకు ఎవరెవరో ఏమేమో చెప్తే వాటిని నమ్మడం వల్ల పరిస్థితి ఇక్కడిదాకా వచ్చింది. ఆ చెప్పుడు మాటలు విని నిర్ణయం తీసుకునే ముందు, తన భార్యతో కలిసి కూర్చొని మాట్లాడుకుంటే వాస్తవాలు తెలిసేవి కదా. ఇద్దరి మధ్య దూరం పెరిగేది కాదు కదా. తన భార్యకి హాస్పిటల్ లో తోడుగా ఉండాల్సిన క్షణాలన్నీ ఆమె మీద ద్వేషంతోనే గడిచిపోయాయి.

యదార్థాలు వేరు.

వాటి వెనుక కారణాలు వేరు

కానీ ఎవరి కథా అల్లికలు వారివే.

విషయాల మీద సృజనాత్మక పోటీ. సమాధానాలు అవసరం లేదు ఎవరికీ..

వారి వారి అహం తృప్తి పడితే చాలు.

చుట్టూ ఉండేది ఇదే మిత్రమా.. ఎవరో నడిపే పడవలో ఎంత దూరం, ఎంతకాలం ప్రయాణిస్తావు.

ఏ ఇద్దరి వ్యక్తుల ఆలోచనలు ఒకేలా ఉండకపోవచ్చు, ప్రతీ సంఘటన అందరికీ ఒకేలా అర్థం అవ్వాలని లేదు. కాబట్టి ఎవరు ఏం చెప్పినా అందులో ఎంత నిజం ఉందో, ఎంత కల్పితమో విచక్షణతో ఆలోచించాలి. ఆ మాటలు చెప్పిన వ్యక్తికి "ఆ మాటలు నీతో చెప్పాల్సిన అవసరం ఏముంది?" అని ఆలోచిస్తే ఆ విషయం మరింతగా అర్థం అవుతుంది. ఎవరేం చెప్పినా మనం విన్నంతకాలం చెప్పే వ్యక్తులు ఎదురవుతూనే ఉంటారు. అలాంటి మాటల పట్ల జాగ్రత్త సుమా..

తనకు సంబంధం లేని విషయాలకు, తన ఊహలను జోడించి, తన భావోద్వేగాన్ని కలిపి మరీ ఎదుటి వ్యక్తికి చేరవేసే మనుషులందరూ ఒక విషయం గుర్తుంచుకోవాలి.

అదట.. ఇదట..

అవునట.. అందుకేనట... అంటూ

ఇంకొకరి వెనుక మాట్లాడే ఈ మాటలే నీ గురించి నీ చెవిలో పడే ఒక రోజు వస్తుంది. జీవితమంతా వీటికే పోతే జ్ఞాపకాలలో ఇవే మిగిలిపోతాయి. అందులో నువ్వెక్కడుంటావు.. మేలుకో మిత్రమా ఇకనైనా..

పూర్తిగా తెలియని విషయాల గురించి అంతా తెలిసినట్టు మాట్లాడకు. ఎదుటి వ్యక్తుల జీవితాలని చులకనగా చూడకు.

M. Jaya Krishna Reddy
M.S.(Counselling & Psychotherapy)
Motivational Speaker
Cell: 9640 21 55 41

## శిశు ఆహారంలో అదనపు చక్కెరలకు అడ్డుకట్ట

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

ఆరు నెలలలోపు శిశువుల కోసం తయారుచేసే ఆహార ఉత్పత్తుల్లో సుక్రోజ్, ఫ్రక్టోజ్ చక్కెరలను కలపడాన్ని నిషేధించాలని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రతిపాదించింది. శిశువుల పోషకాహార ప్రమాణాలను మరింత పటిష్ఠం చేసేందుకు 'ఆహార భద్రత, ప్రమాణాలు--శిశు పోషకాహార సవరణ నిబంధనలు, 2026' ముసాయిదాను అక్టోబర్ 16న కేంద్ర గెజిట్‌లో ప్రచురించింది.ప్రస్తుతం అమల్లో ఉన్న 2020 నిబంధనలు పుట్టినప్పటి నుంచి 24 నెలల వయస్సు వరకు పిల్లలకు ఉద్దేశించిన వివిధ శిశు ఆహార ఉత్పత్తుల పోషక కూర్పు, నాణ్యత, భద్రతా ప్రమాణాలను నిర్దేశిస్తున్నాయి. వీటిలో కార్బోహైడ్రేట్ల వనరులుగా లాక్టోజ్, గ్లూకోజ్ పాలిమర్లకు ప్రాధాన్యం ఉంది. అవసరమైన సందర్భాల్లో మాత్రమే నిర్దేశిత పరిమితులకు లోబడి సుక్రోజ్, ఫ్రక్టోజ్‌లను కలిపేందుకు ప్రస్తుత నిబంధనలు అనుమతిస్తున్నాయి.

తాజా ముసాయిదాలో ఆరు నెలలలోపు శిశువులకు ఉద్దేశించిన ఉత్పత్తుల్లో సుక్రోజ్, ఫ్రక్టోజ్‌లను కలపకూడదనే ప్రత్యేక నిబంధనను ప్రతిపాదించారు. జీవితంలోని తొలి ఆరు నెలలు ఎదుగుదల, వికాసానికి కీలకమైనందున, ఆ వయస్సుకు తగిన పోషక అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తుల తయారీ ఉండాలన్నది ఈ చర్య ఉద్దేశమని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది.చిన్న వయస్సులోనే అదనపు చక్కెరలకు అలవాటుపడటంతో ముడిపడిన ఆహారపరమైన ముప్పులు, బాల్య ఊబకాయం తదితర ఆరోగ్య సమస్యలపై విస్తృత ప్రజారోగ్య చర్యలకు ఈ ప్రతిపాదన తోడ్పడనుందని పేర్కొంది. తొలి ఆరు నెలలు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనే ప్రజారోగ్య సిఫార్సులకు అనుబంధంగా ఈ ప్రమాణాలను బలోపేతం చేస్తున్నట్లు వివరించింది.

**60 రోజుల్లో అభ్యంతరాలు, సూచనలకు అవకాశం**

ఈ ప్రతిపాదన ప్రస్తుతం ప్రజాభిప్రాయ సేకరణ దశలో ఉంది. నోటిఫికేషన్‌తో కూడిన అధికారిక గెజిట్ ప్రతులు ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తేదీ నుంచి 60 రోజుల్లో సంబంధిత వర్గాలు తమ అభ్యంతరాలు, సూచనలు సమర్పించవచ్చు. నిర్ణీత గడువులో అందిన అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం ఎఫ్ఎస్-ఎస్ఏఐ సవరణపై తుది నిర్ణయం తీసుకోనుంది.

## ఐడీబీఐలో ప్రభుత్వ వాటా తగ్గింపుపై స్పష్టీకరణ

## పరిమితి విధించే సవరణ 2003 చట్టంలో భాగం కాలేదని కేంద్రం వివరణ

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

ఐడీబీఐలో ప్రభుత్వ వాటాకు సంబంధించి 2003లో జరిగిన శాసన పరిణామాలపై కొన్ని పత్రికలు, ప్రసార మాధ్యమాల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ ఇచ్చింది. ప్రభుత్వ వాటా తగ్గింపుపై పరిమితి విధించాలని అప్పట్లో ప్రతిపాదించిన సవరణ తిరస్కరణకు గురైందని, పార్లమెంటు ఆమోదించిన చట్టంలో అది భాగం కాలేదని తెలిపింది.

2003 కేంద్ర బడ్జెట్ చర్చలు, ఐడీబీఐ రద్దు చట్టం--2003పై పార్లమెంటులో జరిగిన చర్చల సందర్భంగా ఈ సవరణను ప్రవేశపెట్టారని వివరించింది. అయితే, తుది చట్టంలో ఆ నిబంధనను చేర్చలేదని పేర్కొంది.

ఈ అంశాన్ని 'ఆల్ ఇండియా ఐడీబీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్' కేసులో ఢిల్లీ హైకోర్టు పరిశీలించినట్లు కేంద్రం గుర్తుచేసింది. 2018 డిసెంబర్ 17న రిట్ పిటిషన్‌ను కొట్టివేస్తూ, పార్లమెంటు చర్చల్లో చేసిన ప్రకటనలు ఐడీబీఐలో కేంద్ర ప్రభుత్వ వాటా తగ్గింపును నిరోధించలేవని కోర్టు పేర్కొన్నట్లు తెలిపింది.పార్లమెంటు ఆమోదించిన చట్టానికి సభలో చేసిన ప్రకటనలు ప్రత్యామ్నాయం కాలేవని, చట్టాన్ని అధిగమించలేవని తీర్పులో స్పష్టం చేసినట్లు వివరించింది. ప్రతిపాదిత సవరణను చట్టంలో చేర్చకపోవడం వల్ల కలిగే ప్రభావంపై పార్లమెంటుకు అవగాహన ఉందని కోర్టు అభిప్రాయపడినట్లు పేర్కొంది.

సభలో చేసిన ప్రకటనలను ఉద్యోగులకు ఇచ్చిన హామీగా పరిగణించి, వాటి ఆధారంగా ప్రభుత్వ చర్యను అడ్డుకోవాలనే వాదన ఈ సందర్భంలో వర్తించదని కోర్టు తెలిపినట్లు కేంద్రం వివరించింది. ఐడీబీఐ రద్దు చట్టం--2003ను స్థిరపడిన చట్ట వ్యాఖ్యాన సూత్రాలకు అనుగుణంగానే అర్థం చేసుకోవాలని తీర్పులో పేర్కొన్నట్లు వెల్లడించింది.

## వాయు కాలుష్య నియంత్రణకు సాంకేతిక పరిష్కారాలు

**-స్టార్టప్‌లతో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ చర్చలు**
**-తక్కువ ఖర్చుతో విస్తృతంగా అమలు చేయగల ఆవిష్కరణలకు ప్రాధాన్యం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

ఢిల్లీ--జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు తక్కువ ఖర్చుతో, విస్తృత స్థాయిలో అమలు చేయగల సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ రంగంలో పనిచేస్తున్న స్టార్టప్‌లు, ఆవిష్కరణ సంస్థల ప్రతినిధులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. 'స్వచ్ఛమైన గాలిలో భాగస్వామ్యం.. మనందరి బాధ్యత' ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విధాన రూపకర్తలు, సాంకేతిక ఆవిష్కర్తల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు ఈ సమావేశం ముందస్తు చొరవగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అమలు చేయగల పరిష్కారాలతో విధానాల అమలులో ఏకరూపత, పాలనలో పారదర్శకత పెరుగుతాయని తెలిపారు. వాయు కాలుష్య నిర్వహణకు సంబంధించిన తొమ్మిది కీలక రంగాల్లో సమస్యలను ప్రస్తావించి, వాటికి అనుగుణంగా సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై చర్చించారు.




పరిశ్రమల ఉద్గారాల నిరంతర పర్యవేక్షణ వ్యవస్థలు, కాలుష్య నియంత్రణ పరికరాలు, వాహనాల పీయూసీ పరీక్షల్లో అక్రమాలకు తావులేని సాంకేతికత అవసరమని భూపేందర్ యాదవ్ స్పష్టం చేశారు. పరిశ్రమల ఉద్గారాల సమాచారాన్ని ఆయా ప్లాంట్ల నిర్వహణ సమాచారంతో అనుసంధానించడం ద్వారా అవకతవకలను గుర్తించవచ్చన్నారు. ఇందుకు కృత్రిమ మేధ కీలకంగా ఉపయోగపడుతుందని చెప్పారు.

నగరవ్యాప్తంగా గాలి నాణ్యత పర్యవేక్షణ, స్థానిక కాలుష్య పటాల తయారీ, కాలుష్య తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల గుర్తింపు, ముందస్తు అంచనాలపై సమావేశంలో చర్చించారు. కృత్రిమ మేధ, సెన్సర్లు, ఉపగ్రహాలు, డ్రోన్లు, రిమోట్ సెన్సింగ్, సమాచార విశ్లేషణ ద్వారా కాలుష్య మూలాలను ఎప్పటికప్పుడు గుర్తించే అవకాశాలను ఆవిష్కర్తలు ప్రదర్శించారు. చెల్లుబాటయ్యే పీయూసీ ధ్రువపత్రాలు లేని వాహనాలు, నిర్దేశిత వయోపరిమితి దాటిన వాహనాల స్వయంచాలక గుర్తింపు పరిష్కారాలను వివరించారు.

నిర్మాణ, కూల్చివేత ప్రదేశాల్లో దుమ్ము నియంత్రణ, తక్కువ ఖర్చుతో యాంత్రిక రహదారి శుభ్రత, రోడ్లపై దుమ్ము తిరిగి గాలిలోకి లేవడాన్ని పర్యవేక్షించడం, గుంతలను వేగంగా మరమ్మతు చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. స్వచ్ఛమైన వాహనాల వినియోగంతోపాటు ట్రాఫిక్ రద్దీ ఏర్పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాహనాల రాకపోకలను మెరుగుపరచాలని మంత్రి సూచించారు.

పంట అవశేషాలు, పట్టణ ఘన వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు పర్యావరణ అనుకూల పరిష్కారాలపై స్టార్టప్‌లు దృష్టి సారించాలని కోరారు. వరి గడ్డిని సేకరించి, రవాణా చేసి జీవ ఇంధనం, కంపోస్టు, పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్ తదితర ఉత్పత్తులకు వినియోగించడం ద్వారా బహిరంగ దహనాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పంట అవశేషాల నిల్వకు సంబంధిత సంస్థల సమన్వయంతో మార్గదర్శకాలు, క్షేత్రస్థాయి నిల్వ నమూనాలను రూపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

విడివిడి సాంకేతిక పరిష్కారాలను సమగ్రంగా అనుసంధానించి, ఆర్థికంగా ఆచరణ సాధ్యమైన విధానాలుగా విస్తరించాలని మంత్రి సూచించారు. ఇప్పటికే అమలవుతున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్, స్వచ్ఛ ఇంధనాలు, విద్యుత్ వాహనాల ప్రోత్సాహం వంటి చర్యలకు ఇవి తోడ్పడాలని పేర్కొన్నారు.

సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్, ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, వాయు నాణ్యత నిర్వహణ కమిషన్, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిశోధన ఫలాలు ప్రజలకు చేరాలి

**పుణె ఐఐటీఎంలో తొలి సీఎస్ఎస్ఐఎఫ్ సంప్రదింపుల సమావేశం**
**80కిపైగా సంస్థల నుంచి 150 మందికిపైగా ప్రతినిధుల భాగస్వామ్యం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

వాతావరణ శాస్త్ర పరిశోధనలను ప్రజలకు ఉపయోగపడే సేవలుగా మలచడం, ప్రభుత్వ విధానాలు, వివిధ రంగాల నిర్ణయాలకు అవసరమైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా పుణెలో కీలక సమావేశం జరిగింది. కేంద్ర భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటీఎం) శనివారం 'క్లైమేట్ సైన్స్ ఇంటుసర్వీసెస్‌ఫర్ ఇండియా ఫోరం' (సీఎస్ఎస్ఐఎఫ్) తొలి భాగస్వామ్య పక్షాల సంప్రదింపుల సమావేశాన్ని నిర్వహించింది.

దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 80కిపైగా సంస్థల నుంచి 150 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖలు, పరిశోధన, విద్యాసంస్థలు, సేవలందించే సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం, ప్రైవేటు రంగ ప్రతినిధులు వాతావరణ సమాచార అవసరాలపై చర్చించారు.

ఐఐటీఎం డైరెక్టర్ డాక్టర్ ఎ. సూర్యచంద్రరావు స్వాగతోపన్యాసం చేశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కె. దధ్వాల్ ముఖ్య అతిథిగా




ప్రసంగించారు. ఐఐటీఎంలోని సెంటర్ ఫర్ క్లైమేట్ చేంజ్ రీసెర్చ్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సువర్ణ ఫడ్నవీస్ సమావేశ లక్ష్యాలను వివరించారు.

దేశానికి వాతావరణ సేవల సమాచార వ్యవస్థ అవసరంపై ప్రపంచ వాతావరణ సంస్థలోని క్లైమేట్ అప్లికేషన్స్ అండ్ సర్వీసెస్ విభాగం మాజీ అధిపతి డాక్టర్ రూపా కుమార్ కొల్లి ప్రసంగించారు. విధాన నిర్ణయాలకు ఉపయోగపడే వాతావరణ మార్పుల సమాచారం అవసరమని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త అమర్‌దీప్ రాజు వివరించారు. వాతావరణ నమూనాలు, గణాంకాలు, పరిశోధన ఆధారిత సమాచార ఉత్పత్తులపై సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ స్వప్న పనిక్కల్ అవగాహన కల్పించారు.

రంగాలవారీగా నిర్వహించిన చర్చల్లో జలవనరులు, వ్యవసాయం, ఆహార భద్రత, విపత్తుల నిర్వహణ, ముప్పు తగ్గింపు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. తీవ్రమైన వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, కార్చిచ్చుల ప్రభావం, ప్రజారోగ్య అవసరాలపై ప్రతినిధులు చర్చించారు. పునరుత్పాదక ఇంధనాలకు మార్పు, బీమా, ఆర్థిక నష్టాల అంచనాలో వాతావరణ సమాచారం వినియోగాన్ని పరిశీలించారు.

సముద్ర ఉష్ణ తరంగాలు, సముద్ర జీవ ఉత్పాదకత, తీరప్రాంతాల ముప్పులు, భవిష్యత్ వాతావరణ అంచనాలపైనా చర్చలు జరిగాయి. పరిశీలనల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆచరణలో ఉపయోగపడే సేవలుగా మార్చేందుకు అవసరమైన విధానాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.

వివిధ రంగాల ప్రతినిధులు తమకు అవసరమైన వాతావరణ సమాచారం, క్షేత్రస్థాయి సవాళ్లు, సేవలపై అంచనాలను తెలియజేశారు. సమావేశంలో వచ్చిన సిఫార్సులు వాతావరణ శాస్త్రం, ప్రభుత్వ విధానాలు, సామాజిక అవసరాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేసేందుకు దోహదపడనున్నాయి.

భారత వాతావరణ శాఖ, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, భారతీయ రిజర్వు బ్యాంకు, ఇన్‌కాయిస్, భారత వ్యవసాయ పరిశోధన మండలి సంస్థలతోపాటు పలు రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. శాస్త్రీయంగా విశ్వసనీయమైన, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన వాతావరణ సేవల అభివృద్ధికి సీఎస్-ఎస్ఐఎఫ్ ద్వారా నిరంతర సంప్రదింపులు కొనసాగించనున్నారు.

## సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో క్షేత్ర పర్యటన

## కాలీఫ్లవర్, షేడ్ నెట్ హౌస్, పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ సురేంద్రమోహన్

**ఎల్‌నినో నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి**
**యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు, స్ప్రింక్లర్ ద్వారా సేద్యం చేయాలి**
**ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్ పరికరాలు, సబ్సిడీ విత్తనాలు అందజేయాలని ఆదేశం**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్ ఐఏఎస్ శనివారం సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేశారు.



కోదాడ మండలంలో కాలీఫ్లవర్ అంత క్షేత్ర సందర్శన

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో కాలీఫ్లవర్ సాగు చేస్తున్న రైతుల క్షేత్రాలను స్వయంగా పరిశీలించారు. రైతు ఖాజామియా 6 ఎకరాల్లో కాలీఫ్లవర్ సాగు చేస్తున్నారు.

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పంటలు సాగు చేయాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా రైతులకు డ్రిప్ పరికరాలు, సబ్సిడీ విత్తనాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. యాసంగి సీజన్‌లో రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలను స్ప్రింక్లర్ సేద్య పద్ధతిలో సాగు చేసుకోవాలని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులపై రైతు వేదికల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు తమకు సబ్సిడీపై విత్తనాలు అందజేయాలని కోరారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి స్వయంగా పొలాలను సందర్శించి సూచనలు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కొర్లపహాడ్‌లో షేడ్ నెట్ హౌస్ సందర్శన

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామంలో సమీకృత ఉద్యానాభివృద్ధి మిషన్ పథకం కింద ఏర్పాటు చేసిన షేడ్ నెట్ హౌస్‌ను పరిశీలించారు. రైతు ఆలం మౌనిక ఈ షేడ్ నెట్ హౌస్‌లో ఆకుకూరలు, ఉల్లిని సాగు చేస్తున్నారు. అలాగే గ్రోబ్యాగుల్లో అల్లం, పసుపు పంటలను ఒక్కో పంటకు 13,500 మొక్కలను పెంచుతున్నారు. పసుపులో మేఘాలయ రకం, అల్లంలో రియో డి జెనీరో రకం సాగు చేస్తున్నారు .ఆర్వో ప్లాంట్ ద్వారా ఫెర్టిగేషన్ పద్ధతిలో పోషకాలు అందిస్తున్నారు.

రైతులు మౌనిక, హారిక ఇద్దరూ ఏడాది కాలంగా ఈ సాగు చేస్తున్నారు. ఈ యూనిట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు ఎంఐడీహెచ్

పథకానికి పంపినట్లు అధికారులు తెలిపారు. కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి అధికారులకు సూచించారు.

ఆరెగూడెంలో పత్తి క్షేత్రాల పరిశీలన

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో పత్తి పంట క్షేత్రాలను సందర్శించారు. రైతులతో ముచ్చటించి, పంట పరిస్థితి, సాగులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనల్లో ఆయా జిల్లాల జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.



## హెడ్‌లైన్: తిరుపతిలో వైసీపీ నేతలపై పోలీసుల కేసుల నమోదు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
ఏపీలోని తిరుపతిలో స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో వైయస్సార్‌సీపీ సీనియర్ నేత భూమన కరుణాకరరెడ్డి, ఆయన కుమారుడు అభిషేక్ రెడ్డిలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ వినోద్ కుమార్ మరియు కానిస్టేబుల్ విజయ్ కుమార్ చేసిన ఫిర్యాదుల మేరకు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు దాఖలయ్యాయి. అయితే, నామినేషన్ల సమయంలో తమను అడ్డుకున్న టీడీపీ నేతలపై మాత్రం పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు



వస్తున్నాయి.

## కర్నూలు మేయర్ బరిలో అత్తాకోడళ్లు!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
ఏపీలోని కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఆసక్తికరమైన రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. ఈ ఎన్నికల్లో టీడీపీ మేయర్ అభ్యర్థిగా విజయ ప్రత్యూష, వైయస్సార్‌సీపీ అభ్యర్థిగా సుశీల పోటీ చేస్తున్నారు. వీరు వరుసకు అత్తాకోడళ్లు కావడం గమనార్హం. విజయ ప్రత్యూష సోదరి ప్రియాంక, సుశీల కుమారుడిని వివాహం చేసుకోవడంతో ఇరు కుటుంబాల మధ్య బంధుత్వం ఏర్పడింది. రెండు ప్రధాన పార్టీల తరపున వీరు బరిలో ఉండటంతో, రాజకీయ వర్గాల్లో మరియు ప్రజల్లో ఈ అత్తాకోడళ్ల పోటీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## మాజీ డిప్యూటీ సీఎం సమక్షంలో వైసీపీలో చేరికలు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గంలో కూటమి పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. కొమరాడ మండలం కోర్టు పంచాయతీ, రాయపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు శుక్రవారం టీడీపీని వీడి వైయస్సార్‌సీపీలో చేరాయి. చినమేరంగిలోని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన వారికి ఆమె సాదరంగా ఆహ్వానం పలికారు.



## శ్రీరాములపల్లెలో శ్రీ దుర్గేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు









**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
అన్నమయ్య జిల్లా దసరా శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని రామసముద్రం మండలం ఆర్. నడింపల్లి గ్రామ పంచాయతీ శ్రీరాములపల్లె గ్రామం లోని శ్రీ దుర్గేశ్వరి మాత ఆలయంలో శనివారం ఆలయ పూజారి మంగమ్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయం వద్ద పచ్చని తోరణాలు కట్టి, విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు,భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా బిల్డర్ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి వేడుకలు మాకుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి శ్రీ దుర్గేశ్వరి మాతను దర్శించుకుంటామని ,అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సంవృద్ధి గా కురిసి పాడి పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ప్రత్యేక ఆకర్షణ పూజారి మంగమ్మ మనవరాళ్లు( చిన్నారులు )అమ్మవారి వేసాధారణ తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

ఈ కార్యక్రమంలో పూజారులు మంగమ్మ శాంతప్ప, వెంకటప్ప, రామలక్ష్మి కృష్ణమూర్తి, శోభ, ప్రశాంత్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరులో దుర్గాదేవి అమ్మవారి వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**రాయికల్ ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
జగిత్యాల జిల్లా, రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో నెలకొల్పిన దుర్గాదేవి మండపం వద్ద చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పాల్గొని చిన్నారులకుఅక్షరాభ్యాసంచేయించారు.దసరా శరన్నవరాత్రుల సందర్భంగా చిన్నారులకు విద్యాభ్యాసం ప్రారంభించడం ఆనవాయితీగావస్తోందని, విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ వనిత రమేష్,నవదుర్గా సేవాసమితి సభ్యులు భక్తులు, పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ, భవానీ దీక్ష స్వాములు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా.. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి! నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం ప్రశ్నించే నాయకత్వాన్ని ఎన్నుకోండి!

**నాగర్ కర్నూల్ ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఉమ్మడి నల్గొండ--ఖమ్మం--వరంగల్ మరియు హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే ముందు ప్రతి నిరుద్యోగ పట్టభద్రుడు ఒక్కసారి ఆలోచించాలి.

ప్రియమైన నిరుద్యోగ మిత్రులారా!

మన చేతిలో ఉన్న ఓటు కేవలం ఒక గుర్తుకు వేసే ముద్ర మాత్రమే కాదు. అది మన భవిష్యత్తును నిర్ణయించేశక్తి.మనసమస్యలను శాసనమండలిలో వినిపించే నాయకుడిని ఎన్నుకునే అవకాశం. మన కష్టాలను, మన కలలను, మన ఆకాంక్షలను ప్రతిబింబించే ప్రతినిధిని ఎంపిక చేసుకునే ప్రజాస్వామ్యహక్కు.అందుకే రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు ఓటు వేసే ముందు వారి గత పనితీరు, ప్రస్తుత వైఖరి, భవిష్యత్తు కార్యాచరణ గురించి ఆలోచించాల్సిన బాధ్యతప్రతిపట్టభద్రుడిపై ఉంది.మన చదువులకు విలువ ఎక్కడుంది?

ఒక నిరుద్యోగ యువకుడు డిగ్రీ పూర్తి చేయడానికిఎన్నోకష్టాలు పడతాడు. తల్లిదండ్రులు తమ రెక్కల కష్టంతో అప్పులు చేసి చదివిస్తారు. కుటుంబానికి అండగా నిలవాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని, ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకలలనునెరవేర్చాలనిఆశపడతాడు.

కానీ చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగంకోసంసంవత్సరాలతరబడిఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడితే ఆ యువకుడి బాధను ఎవరు అర్థం చేసుకుంటారు?

నోటిఫికేషన్ల కోసం ఎదురుచూపులు, పోటీ పరీక్షలకోసంనిరంతర శ్రమ, పరీక్షల నిర్వహణలో జాప్యాలు,నియామకప్రక్రియలోసమస్యలు,కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై వివాదాలు, విద్యార్హతలు ఉన్నప్పటికీ తగిన అవకాశాలు లభించకపోవడం వంటి సమస్యలు యువతను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

ఉద్యోగం అనేది కేవలం ఒక వ్యక్తి జీవనోపాధి మాత్రమే కాదు. అది ఒక కుటుంబానికి భరోసా, ఒక తల్లిదండ్రికి గర్వకారణం, ఒక యువకుడికి ఆత్మగౌరవం.

అధికార పార్టీ అయినా.. ప్రతిపక్ష పార్టీ అయినా ప్రశ్నించాల్సిందే!

ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న పార్టీని ప్రశ్నించడం ఎంత ముఖ్యమో, ప్రతిపక్ష పార్టీల బాధ్యతను కూడా అంచనా వేయడం అంతే ముఖ్యం.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించాలి. ఉద్యోగ నియామకాల విషయంలో సాధించిన పురోగతి ఏమిటి? పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలేమిటి? నిరుద్యోగులకుఉపాధిఅవకాశాలు కల్పించేందుకు రూపొందించిన కార్యాచరణ ఏమిటి? అనే అంశాలను పరిశీలించాలి.

అదేవిధంగాప్రతిపక్షపార్టీలను కూడా ప్రశ్నించాలి. వారు అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ఏం చేశారు? ప్రస్తుతం యువత సమస్యలపై ఎంత చిత్తశుద్ధితో పోరాడుతున్నారు? వారి హామీలకు ఆచరణ సాధ్యమైన ప్రణాళికలు ఉన్నాయా?

ఎన్నికల సమయంలో మాత్రమే నిరుద్యోగ యువత గుర్తుకు రావడం సరైన రాజకీయ సంస్కృతి కాదు. యువత సమస్యలపై నిరంతరం పోరాడేనాయకత్వమేసమాజానికిఅవసరం.మనకు కావాల్సింది పార్టీల పేర్లు చూసి ఓట్లు అడిగే నాయకులు కాదు.. పట్టభద్రుల సమస్యలను అధ్యయనం చేసి, వాటి పరిష్కారం కోసం బాధ్యతాయుతంగా పోరాడే ప్రతినిధులు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అంటే కేవలం ఒక పదవి కాదు!పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ రాజకీయ ఎన్నికలతో పోలిస్తే ప్రత్యేకమైన ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. ఈ ఎన్నికల్లో ఓటు వేసే పట్టభద్రులు తమ వ్యక్తిగత ప్రయోజనాలకే కాకుండా విద్య, ఉద్యోగాలు, యువత భవిష్యత్తు, ప్రభుత్వ నియామకాలు వంటి విస్తృత అంశాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యే వ్యక్తి శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలను ప్రస్తావించాలి. ప్రభుత్వ విధానాలపైప్రశ్నించాలి. నిరుద్యోగులకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి.ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, ఖాళీల భర్తీ, నియామక ప్రక్రియలో పారదర్శకత, నిరుద్యోగులకున్యాయమైనఅవకాశాలు,విశ్వవిద్యాలయాల అభివృద్ధి, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.అయితే ఇవన్నీ కేవలం ఎన్నికల ప్రచారంలోచేసే వాగ్దానాలుగా మిగిలిపోకూడదు. ఎన్నికల అనంతరం కూడా నిరంతర పర్యవేక్షణ, బాధ్యతాయుతమైన కార్యాచరణ ఉండాలి.

నిరుద్యోగ యువత రాజకీయ చైతన్యంతో ముందుకు రావాలి!నిరుద్యోగులారా.. మన సమస్యలను మరొకరు వచ్చి పరిష్కరిస్తారని ఎదురుచూడటం మాత్రమే సరిపోదు. మన హక్కుల గురించి మనం తెలుసుకోవాలి. మన సమస్యలను మనమే ప్రశ్నించాలి. మన భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాల్లోచైతన్యవంతమైనపాత్రపోషించాలి.ఎన్నికల సమయంలో డబ్బు, వ్యక్తిగత ప్రలోభాలు, కులం, మతం, ప్రాంతం లేదా పార్టీ అభిమానం ఆధారంగా కాకుండా అభ్యర్థి అర్హత, నిజాయితీ, ప్రజా సమస్యలపై అవగాహన, గత పనితీరు, భవిష్యత్తు కార్యాచరణ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి.

ఎవరు మన సమస్యలను నిజంగా అర్థం చేసుకుంటున్నారు? ఎవరు నిరుద్యోగుల తరఫున నిలబడగలరు? ఎవరి హామీలకు స్పష్టమైన కార్యాచరణ ఉంది? ఎవరు ఎన్నికల తర్వాత కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారు? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతకాలి.

ఓటు వేయడం మన హక్కు. సరైన అభ్యర్థిని ఎంచుకోవడంమనబాధ్యత.ప్రశ్నించే నాయకుడిని ఎన్నుకోవడం మన భవిష్యత్తుకు అవసరం.

ఈసారి ఓటు మన భవిష్యత్తు కోసం!

ఉమ్మడి,నల్గొండ--ఖమ్మం--వరంగల్, హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగిన ప్రతిపట్టభద్రుడూఈఎన్నికలను ఆలోచనాత్మకంగా తీసుకోవాలి.ప్రభుత్వంలోఉన్నవారైనా,ప్రతిపక్షంలో ఉన్నవారైనా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. హామీలు ఇచ్చినవారు వాటి అమలు గురించి సమాధానం చెప్పాలి. నిరుద్యోగుల సమస్యలను రాజకీయ లబ్ధి కోసం కాకుండా నిజమైన ప్రజా సమస్యలుగా చూడాలి.

మన ఓటు విలువను గుర్తించాలి. మన ప్రశ్నలకు సమాధానాలు కోరాలి. అభ్యర్థుల హామీలను పరిశీలించాలి. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిర్ణయం తీసుకోవాలి.

ఎందుకంటే ఈరోజు మనం వేసే ఓటు రేపటి యువతకు ఎలాంటి అవకాశాలు ఉండాలనే దానిపై కూడా ప్రభావం చూపుతుంది.

**నిరుద్యోగ మిత్రులకు విజ్ఞప్తి!**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీలైనా.. ఎవరికైనా ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి.

మన ఉద్యోగాల గురించి ఎవరు మాట్లాడుతున్నారు?

మన సమస్యల పరిష్కారం కోసం ఎవరు పోరాడుతున్నారు?

మన హక్కుల కోసం ఎవరు నిలబడుతున్నారు?

ఎన్నికల తర్వాత కూడా మనకు అందుబాటులో ఉండే నాయకుడు ఎవరు?

ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకున్న తర్వాతే మీ ఓటుపై నిర్ణయం తీసుకోండి.

మన,ఓటుఅమ్ముడుపోకూడదు.. మన ఆత్మగౌరవం తలవంచకూడదు.. మన భవిష్యత్తు రాజకీయ హామీలకు బలికాకూడదు!

పార్టీ ఏదైనా కావచ్చు.. అభ్యర్థి ఎవరైనా కావచ్చు.. నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి, ప్రజలకు జవాబుదారీగా ఉండే నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వండి.ఓటు అనేది ఐదేళ్ల రాజకీయ భవిష్యత్తును మాత్రమే కాదు.. మన హక్కుల కోసం ప్రశ్నించే గొంతును కూడా నిర్ణయిస్తుంది. కాబట్టి పట్టభద్రులారా.. ఆలోచించి ఓటు వేయండి.. ప్రశ్నించే నాయకత్వాన్ని ఎంచుకోండి.. నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బాటలు వేయండి.

## ధర్మాజీపేట్ గాంధీ తాండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా!!సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని రాయికల్ మండలం ధర్మజీపేట గాంధీ తాండాకు చెందిన నూతన లంబాడీ సంఘం పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లంబాడీ సంఘంఅధ్యక్షులుగుగ్లావత్‌రాజునాయక్‌ఉపాధ్యక్షులు అజ్మీరా రాజేష్ పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారుగాంధీ తాండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, తాండాలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.తాండా ప్రజల సంక్షేమం,



అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, మాజీ సర్పంచ్ హరీష్, రాయికల్ మండల కాంగ్రెస్



పార్టీ ఉపాధ్యక్షులు రాజ శేఖర్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, తట్లవాయి సర్పంచ్ మల్లేశం,భూక్యా తిరుపతి, అంగోత్ తిరుపతి వార్డు మెంబర్ , బాంద్రా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఫాక్స్ చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు, నూతనకార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు, నూతనకార్యవర్గ సభ్యులు,మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల పట్టణ ఎల్ఎల్ గార్డెన్స్ లో రైతు సేవా సంకల్ప సభ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం రౌతు గంగాధర్ రవీందర్ రావు మాజీ జడ్పీటీసీ పెండెం రాములు మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి మాజీ పాక్స్ చైర్మన్ సదాశివ రావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు



దుమల రాజ్ కుమార్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ చిక్కుల భూమయ్య పాక్స్ డైరెక్టర్ లు అదరవేని రాజయ్య,మంచాల మల్లేశం,నట్టి వెంకటేశం,బల్లనిసారయ్య,రేగుంటదుబ్బవ్వ,పునుగోటి పురుషోత్తం రావు,నీరటి గంగారెడ్డి,జుంబర్తి శంకర్,బొల్లె గంగయ్య,కేతి రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,నాగిరెడ్డిగంగారెడ్డి,చమిల్ల మంజుల,కౌన్సిలర్ లు సర్పంచులు రైతులు నాయకులు తదితరులు



పాల్గొన్నారు.

## ఇథనాల్ తయారీకి షుగర్ వాడకంపై నిషేధం.. రానున్న రోజుల్లో తగ్గనున్న చక్కెర ధరలు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
దేశవ్యాప్తంగా నిత్యం పెరుగుతున్న చక్కెర ధరలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా, ఇథనాల్ తయారీ ప్రక్రియలో చక్కెర, చెరుకు రసం, షుగర్ సిరప్ మరియు బి-హెవీ మొలాసిస్‌లను వినియోగించడాన్ని పూర్తిగా నిషేధిస్తూ ప్రభుత్వం అధికారికంగా తక్షణ ఉత్తర్వులు జారీ చేసింది.
ప్రధానంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ ఏడాది రుతుపవనాలలో తక్కువ వర్షపాతం నమోదైన కారణంగా చెరుకు సాగు విస్తీర్ణం తగ్గి, దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుగా ఉన్న చక్కెర ధరలు సామాన్యులకు భారంగా మారకుండా ఉండేందుకు కేంద్రం ఈ ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టింది. ఈ తాజా నిర్ణయం ద్వారా ఇథనాల్ ఉత్పత్తికి మళ్ళించబడే చక్కెర నిల్వలు తగ్గి, దేశీయ మార్కెట్‌కు తగినంత సరఫరా అందుబాటులోకి



వస్తుందని భావిస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో చక్కెర ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టి, సామాన్యులకు, గృహిణులకు ఎంతో ఊరట లభించే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ఇంటికి పోలీసులు.. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలు



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
పల్నాడు జిల్లా, మాచర్ల వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంటికి పోలీసులు భారీగా చేరుకున్నారు.
ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న వేళ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులు అత్యంత అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టారు.
ఇందులో భాగంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి పోలీసులు అధికారికంగా నోటీసులు జారీ చేశారు. ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు తీసుకుంటున్న ఈ ముందస్తు భద్రతా చర్యలు ప్రస్తుతం స్థానిక రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.

## వెల్దండలో దసరా ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు - సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం





**వెల్దండ ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
వెల్దండ గ్రామంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లపై గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేద పండితుల సలహాలు, సూచనల మేరకు పండుగ తేదీలను ఖరారు చేశారు. మంగళవారం 20వ తేదీన దసరా (విజయదశమి), బుధవారం నాడు ఎదురుకోళ్లు, గురువారం నాడు సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ మూడు రోజుల పాటు గ్రామంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ ఆటపాటలు నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి గిరి, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఉద్రిక్తత.. నామినేషన్లకు వెళ్తున్న వైయస్సార్‌సీపీ అభ్యర్థుల అడ్డగింత!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
పల్నాడు జిల్లా దాచేపల్లిలో రాజకీయంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్తున్న వైయస్సార్‌సీపీ అభ్యర్థులను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, వైయస్సార్‌సీపీ నాయకులకు మధ్య తీవ్ర వాగ్వాదం మరియు తోపులాట జరిగింది. పోలీసుల ఏకపక్ష తీరును తీవ్రంగా నిరసిస్తూ వైయస్సార్‌సీపీ అభ్యర్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.



## మాజీ మంత్రి శ్రీమతి విడదల రజిని గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షేక్ కరీమూన్ గారు!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
ఈరోజు చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షేక్ కరీమూన్‌గారు, పూర్వపు రాష్ట్ర మంత్రివర్యులు, వైయస్సార్‌సీపీ నాయుకురాలుశ్రీమతివిడదలరజినిగారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా చిలకలూరిపేట పట్టణాభివృద్ధి, వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.

## హెడ్‌లైన్: కొవ్వూరు మున్సిపల్ ఎన్నికల్లో వెనక్కి తగ్గుతున్న వైసీపీ!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపల్ ఎన్నికల వేళ వైయస్సార్‌సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కొవ్వూరు వైయస్సార్‌సీపీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎంపికైన మన్నే పద్మ పోటీ నుండి తప్పుకోవడంతో, పార్టీ అధిష్టానం మరో అభ్యర్థిని వెతికే పనిలో పడింది. అదేవిధంగా, వార్డు సభ్యులు కూడా నామినేషన్లు వేసేందుకు వెనకడుగు వేస్తుండటంతో స్థానిక వైయస్సార్‌సీపీ నాయకులు తీవ్ర అయోమయంలో పడ్డారు. మరోవైపు, వైయస్సార్‌సీపీ నేతలు భారీగా టీడీపీలో చేరుతున్నట్లు



సమాచారం వెలువడింది

## బాపట్ల జిల్లా మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామంలో వైభవంగా శ్రీ అంకమ్మ తల్లి అభిషేక కార్యక్రమాలు.. కన్నుల పండువగా భక్తుల పూజలు



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

**పూజా కార్యక్రమాలు:**
బాపట్ల జిల్లా పరిధిలోని మార్టూరు మండలానికి చెందినచారిత్రాత్మకమరియుఆధ్యాత్మిక ప్రాధాన్యత గలద్రోణాదులగ్రామంలోగ్రామదేవత శ్రీ అంకమ్మ తల్లి అభిషేక కార్యక్రమాలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని భక్తులందరూ పవిత్రభావంతో, భక్తిశ్రద్ధలతో ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

**వైభవంగా విశేష అభిషేకాలు**
ద్రోణాదుల గ్రామంలో వెలసిన శక్తిస్వరూపిణి శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. అర్చకులు శాస్త్రోక్తంగా అమ్మవారి మూలవిరాట్టుకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, గంగాజలం తదితర పవిత్ర ద్రవ్యాలతో ఏకాదశ రుద్రాభిషేకం మరియు విశేష అభిషేకాలు ఘనంగా జరిపించారు.
అభిషేకానంతరంఅమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో కూడిన పరిమళభరితమైన పుష్పాలు, పసుపు, కుంకుమలు, గాజులు సమర్పించి ప్రత్యేక అలంకరణ చేశారు. నూతన వస్త్రాలు ధరించి భక్తులు అమ్మవారికి సాష్టాంగ నమస్కారాలు ఆచరించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

**వడ్డిరాజుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు**
ఈ పవిత్ర అభిషేక మరియు పూజా మహోత్సవాలను గ్రామంలోని వడ్డిరాజులు అత్యంత ప్రతిష్టాత్మకంగా, కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి వడ్డిరాజు కులస్తులు అందరూ ఐక్యతతో ముందుకు వచ్చి అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండాప్రసాద వితరణ ఏర్పాట్లను అద్భుతంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామశ్రేయస్సు కోసమే పూజలుగ్రామంలో శాంతిభద్రతలు వర్ధిల్లి, పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే సదుద్దేశంతో ఈ అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ద్రోణాదుల గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేడుకుంటూ ప్రత్యేక హోమాలు మరియు పూజలు జరిపించారు.
ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలి!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
పెరిగిన బియ్యం ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలపై పెనుభారంనిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎం.డి. అక్బర్, న్యాయవాది ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన బియ్యం ధరలతో పాటు వంటనూనెలు, పప్పులు, కూరగాయల ధరలు సామాన్యుడి కుటుంబ బడ్జెట్‌పై భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ఖర్చులు, మరోవైపు ఆసుపత్రి



ఖర్చులు, మందుల ధరలు ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు.
ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతపై తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బియ్యంతో సహా నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచాలని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.
ఎం.డి. అక్బర్ న్యాయవాది

## అన్ని అనుమతులు ఉన్న ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న మాగనూరు పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి.

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
మాగనూరు మండల కేంద్రంలో సర్వేనెంబర్ 8లో సదరు ఇంటి యజమాని మంగలి అశోక్ ఇంటి నిర్మాణం కోసం అన్ని అనుమతులు పొంది పనులు ప్రారంభించారని అయితే పంచాయతీ కార్యదర్శి ఇంటి నిర్మాణాన్ని అడ్డుకోవడం, నిర్మిస్తున్న గోడలను జెసిబి తో కూల్చి వేయడం దారుణమని సిపిఎం జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు విమర్శించారు.
జెసిబి తో దౌర్జన్యంగా ఇంటి నిర్మాణాలను కూల్చివేయడం ఎంతవరకు సభమని ఎంతో కష్టపడి,అప్పులుచేసుకొనిఇంటి నిర్మించుకుంటున్న సామాన్యులపైన దౌర్జన్యం చేయడం సరైంది కాదన్నారు. ఎవరి ప్రోద్బలంతో పంచాయతీ కార్యదర్శి పనిచేస్తున్నారో ఏమో కానీ ఇది సరైనది కాదని దౌర్జన్యానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శి తిమ్మప్పను వెంటనే ఎంపీడీవో గారు



సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.
ఇంటి నిర్మాణాలను కూల్చడం వలన ఇంటి యజమానికి తీవ్రంగా ఆర్థిక నష్టం కలిగిందని అట్టి నష్టపరిహారం పంచాయతీ కార్యదర్శి ద్వారా చెల్లింప చేయాలని ఎంపీడీవోను కోరారు.
అన్ని అనుమతులు ఉన్న ఇళ్లపై దౌర్జన్యం చేయడం మానుకోవాలన్నారు. సామాన్యులను ఇబ్బంది పెట్టే చర్యకు పూనుకుంటే పంచాయతీ కార్యదర్శి పైన పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు .





బాధిత కుటుంబముతో కలిసి ఆయన ఎంపిడిఓ శ్రీనివాస్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.

## నడికుడ తలారి ముత్తన్న (55) ఖతార్ దేశంలో అనారోగ్యంతో మృతి అ కుటుంబానికి తెలంగాణ గల్ఫ్ సమితి ఆర్థిక భరోసా-ఖతార్‌లో తెలుగు సోదరుల సహకారంతో ముత్తన్న కుటుంబానికి రూ.1.20 లక్షల ఆర్థిక సహాయం అందజేత

**రాయికల్ ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం నడికుడ గ్రామానికి చెందిన తలారి ముత్తన్న (55)గల్ఫ్ ఖతార్ దేశంలో అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ గల్ఫ్ సమితి, తెలుగు సోదరుల సహకారంతో రూ.1,20,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకుంది.
ముత్తన్న మృతి వార్తను కుటుంబ సభ్యులు తెలంగాణ గల్ఫ్ సమితి దృష్టికి తీసుకురాగానే సమితి ప్రతినిధులు స్పందించారు. ఖతార్‌లోని కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి, మృతదేహాన్ని త్వరితగతిన స్వగ్రామానికి తరలించేందుకు కీలకంగా కృషి చేశారు.
అనంతరం మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న సమితి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఖతార్‌లోని తెలుగు వారందరికీ ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేసింది
ఈ విజ్ఞప్తికి స్పందించిన పలువురు తెలుగు సోదరులు తమకు తోచినంత సహాయాన్ని అందించారు. ఈ క్రమంలో తెలంగాణ గల్ఫ్ సమితి కార్యవర్గ సభ్యుడు అందుగుల రాకేష్ యాదవ్, గ్రామ పెద్దల సమక్షంలో బాధిత కుటుంబానికి రూ.1,20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.




ఇదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా పరిహారం బాధిత కుటుంబానికి అందేలా చేయడానికి తెలంగాణ గల్ఫ్ సమితి తమ వంతు కృషిని కొనసాగిస్తుందని ప్రతినిధులు తెలిపారు
విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లిన కార్మికులు మృతి చెందినప్పుడు వారి కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక, మానసిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
కష్టకాలంలో మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన ఖతార్‌లోని తెలుగు



సోదరులందరికీ తెలంగాణ గల్ఫ్ సమితి,సౌదీ అరేబియా రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చా కృతజ్ఞతలు తెలిపారు

# కవి రాంబాబు సత్కరిస్తున్న అమ్మంగి వేణుగోపాల్.



**మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

తొర్రూరు దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ గ్రూప్ లో పంపిన కవితల నుండి ఎంపిక చేసిన 65 మంది కవుల 130 కవితలను ప్రచురించిన దర్పణస్వరాలు కవితా సంకలనాన్ని తెలంగాణ సాహిత్య కళా పరిషత్ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి ,కాళోజి అవార్డు గ్రహీత, అమ్మంగి వేణుగోపాల్ ఫేస్బుక్లో కవి సంగమం నిర్వహకులు కవి యాఖూబు దర్పణం స్వరాలు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ సాహిత్య సేవ చేస్తున్న సూర్యప్రకాశ్రావు సేవలు ప్రశంసనీయమని కవులు మంచి మంచి అంశాల్లో కవితలు తీసుకురావడం వారిని ప్రోత్సహించడం విభిన్న ప్రక్రియలలో సాహిత్య రచనలు చేయించడం ఎంతో అభినందనీయమని అన్నారు ప్రజల్లో చైతన్య కలిగించేలా ఆలోచింపచేసేలా కవిత వస్తువులు ఉండాలని అన్నారు ప్రస్తుతం వర్ధమాన కవుల సంఖ్య ఎంతగానో పెరగడం గర్వించదగ్గ విషయమని అని చెప్పారు కవులు తమరి కవితలను చదవడమే కాకుండా గతంలో ప్రముఖ కవుల కవితలను చదవడం ద్వారా స్ఫూర్తి పొందుతారని కవులు విభిన్న అంశాల్లో ఎంచుకొని కవితలు రాయడం ద్వారా తమ సాహిత్య ప్రతిభ పెంపొందించుకోవచ్చని అన్నారు ప్రభుత్వ పథకాల గురించి విభిన్న కోణంలో రచనలు చేయాలని సామాజిక సమస్యలపై కూడా రచనలు చేయడం ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందుతారని అన్నారు.గ్రూప్ నిర్వాహకులు సాహిత్య వేదిక డాక్టర్ సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ రచయితలను ప్రోత్సహించడానికి కరోనా సమయంలో 2019 నుంచి ఇప్పటిదాకా నిర్వహించడం జరుగుతుందని . ప్రతిరోజు కవులు ఒక అంశం మీద రాసిన కవిత మీద కొందరు సమీక్ష చేయడం జరుగుతుంది. ఇప్పటివరకు 1900కు పైగ రాయవరం సూర్యప్రకాష్ రావు ఆధ్వర్యంలో వాట్సప్ వేదికగా ఏడు సంవత్సరాలుగా ఒక అంశం మీద కవులు రాసిన కవితలు కవులను ఆహ్వానించడం ఆయా అంశానికి సంబంధించిన కవితను ఆరోజు సమీక్షకు ఒక కవిని ఎంపిక చేయడం రాసిన కవుల కవితలను సమీక్షించడం ఆపై బైసా దేవదాస్ ఎడిటర్ గా ఉన్న నేటి నిజం పత్రికలో ఉత్తమంగా ఎన్నిక చేసిన కవితలను ప్రచురింపజేయడం చేస్తున్నారని అన్నారు . కాగా తొర్రూర్ పట్టణానికి చెందిన ఉత్తమ సాహిత్య అవార్డు గ్రహీత పలు అవార్డులు పురస్కారాలు పొందిన కవి,తెలంగాణ సామాజిక రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు ఏడు సంవత్సరాలుగా సమీక్షిస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి సీతాలక్ష్మి పర్మి వెంకట సత్యమూర్తి రామకృష్ణ చంద్రమౌళి , గుర్రాల వెంకటేశ్వర్లు నాగిరెడ్డి అరుణ్ జ్యోతి, గుండం మోహన్ రెడ్డి, వద్దిరాజు ప్రవీణ్ కుమార్ మరియు కవులు పాల్గొన్నారు.

# గోకవరంలో 10 కిలోల గంజాయి స్వాధీనం

## ఇద్దరు సాధువుల అరెస్ట్.. మొబైల్ ఫోన్, రూ.1,500 నగదు స్వాధీనం



**గోకవరం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తంటికొండ ఆర్చ్ సమీపంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో10కిలోలగంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. రంపచోడవరం నుంచిరాజమహేంద్రవరంవెళ్లే జాతీయ రహదారి 516ఈపైశనివారం ఉదయం ఈ తనిఖీలు నిర్వహించారు.

పోలీసుల వివరాల ప్రకారం.. రెండు బ్యాగులతో వెళు_న్న ఇద్దరు వ్యక్తుల ప్రవర్తనపై అనుమానం రావడంతో వారిని ఆపి విచారించారు. గోకవరం డిప్యూటీ తహసీల్దార్ సమక్షంలో చట్టపరమైన విధానాలను అనుసరించి తనిఖీలు నిర్వహించగా, వారి వద్ద ఉన్న రెండు పార్సిళ్లలో గంజాయి గుర్తించారు. ఒక్కో పార్సిల్‌లో ఐదు కిలోల చొప్పున మొత్తం 10 కిలోల గంజాయి ఉన్నట్లు నిర్ధారించారు. గంజాయితో పాటు ఒక వివో వై21 మొబైల్ ఫోన్, రూ.1,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టయిన వారి వివరాలు**

అరెస్టయిన వారిలో గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామానికిచెందినబత్తులశ్రీనివాసరావు అలియాస్ స్వామి(46),డాక్టర్బి.ఆర్.అంబేద్కర్కోనసీమజిల్లా ద్రాక్షారామానికి చెందినక్రీసాయిరెడ్డి(60) ఉన్నారు.వీరిద్దరూసాధువులుగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గతంలోనూ కేసులు

బత్తుల శ్రీనివాసరావు అలియాస్ స్వామిపై గతంలోనూ రెండు గంజాయి సంబంధిత కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా కె.డి.పేట పోలీస్ స్టేషన్‌లో 2021లో, వైఎస్సార్ కడప జిల్లా బి.మఠం పోలీస్ స్టేషన్‌లో 2025లో కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం1985లోని సెక్షన్ 8(సి)రెడ్‌విత్ 20(బి)కింద క్రైం నంబర్ 277/2026గా కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ప్రత్యేక అలంకరణలో వాసవి మాత, సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు





**మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

తొర్రూరు డివిజన్ కేంద్రంలో శ్రీ వాసవి మాత ఆలయంలో, గాయత్రి మందిరంలో ,భద్రకాళి మందిరం, వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు, కాగా శ్రీ వాసవి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో సారంగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న వాసవి మాతను శనివారం శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం గా అలంకరించి లక్ష్మీ అష్టోత్తరాలు మహిళలువచ్చేప్రత్యేకంగా కుంకుమ పూజలనుకమిటీఅధ్యక్షులుచలువాదిసత్యనారాయ ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగేశ్వరరావు ,కోశాధికారి బోనగిరి శంకర్ ల నేతృత్వంలో నిర్వహించారు. మహిళలకు ఈ సందర్భంగా అమ్మవారివద్దపూజించినగాజులుమంగళప్రదమైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చలువాది అనుపమ, తేరాల కళావతి, ఇందిరా, మహిళలు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజలను ప్రతిరోజు పురోహితులు కొల్లావర్జుల రమేష్ శర్మ శ్రీనివాస్‌లఆధ్వర్యంలోనిర్వహిస్తున్నారు.పట్టణంలో దేవి ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసి నవరాత్రిఉత్సవాలనుభక్తమండలినిర్వహిస్తున్నారు. ఆయ కార్యక్రమంలో భవాని మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు.

# గోకవరంలో 14.400 కిలోల గంజాయి స్వాధీనం

## నీలం రంగు యమహా ఆర్15 బైక్, రెండు మొబైల్ ఫోన్లు సీజ్.. ఇద్దరు నిందితుల అరెస్ట్



**గోకవరం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తంటికొండ ఆర్చ్ సమీపంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లోగంజాయిఅక్రమరవాణావెలుగుచూసింది. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి గంజాయి, మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నం

పోలీసుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 17న గోకవరం ఎస్ఐ బి. నాగమణి ఆధ్వర్యంలో సిబ్బందిరంపచోడవరంనుంచిరాజమహేంద్రవరం వైపు వెళ్లే ఎన్‌హెచ్516ఈ జాతీయ రహదారిపై వాహనతనిఖీలునిర్వహిస్తున్నారు. ఈ సమయంలో నీలం రంగు యమహా ఆర్15 మోటార్ సైకిల్‌పై తెల్లని గోనె సంచిలో మూట కట్టి తీసుకువస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి వెనక్కి తిరిగి పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకుని తనిఖీ చేశారు.

గోకవరం డిప్యూటీ తహసీల్దార్ సమక్షంలో గోనె సంచిని పరిశీలించగా, అందుల గంజాయి ఉన్నట్లుగుర్తించారు.ఎలక్ట్రానిక్‌తూకం యంత్రంతో బరువుకొలవగా14.400కిలోలగంజాయి ఉన్నట్లు నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టయిన నిందితులు వీరే

ఉప్పలపాటి నరేంద్ర (25) అద్దంకి గ్రామం, ప్రకాశం జిల్లా.బాలస్వామి వెంకటేష్ (36) ఒంగోలు పట్టణం, ప్రకాశం జిల్లా.

ప్రాథమిక విచారణలో గంజాయిని సేకరించి ఒంగోలు వైపు తరలిస్తున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసు రికార్డుల్లో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఇతరుల పాత్రపై కూడా దర్యాప్తు చేయాల్సి ఉంది.స్వాధీనం చేసుకున్న వస్తువులు

గంజాయి14.400 కిలోలునీలం రంగు యమహా ఆర్15 మోటార్ సైకిల్ ఒకటి

వాహన రిజిస్ట్రేషన్ నంబర్ TS 08 GX 3252ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు రెండు

ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు

ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం, 1985లోని సెక్షన్ 8(సి) రెడ్‌విత్ 20(బి) కింద కేసు నమోదు చేసి, నిందితులపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, ఇలాంటి కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన ప్రజలు పోలీసులకు తెలియజేయాలని గోకవరం పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి అక్రమ రవాణా.. ముగ్గురు నిందితుల అరెస్ట్.



**మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10.165 కిలోల ఎండు గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.5 లక్షలుగా అంచనా వేశారు.

**పెట్రోలింగ్‌లో పట్టుబడిన నిందితులు**

17.10.2026న ఉదయం సుమారు 10:50 గంటలకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, జ్యోతిరావు ఫూలే సెంటర్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న రెండు బ్యాగులు, ఒక చేతి సంచిలో బ్రౌన్ రంగు టేపుతో ప్యాక్ చేసిన 10.165 కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనంచేసుకున్నారు.

ఒడిశానుంచికొనుగోలుచేసిహైదరాబాద్‌లోవిక్రయించేందు కుట్రపోలీసులవిచారణలో నిందితులు ఒడిశా రాష్ట్రానికి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసిహైదరాబాద్‌లోవిక్రయించడంద్వారా లాభాలు పొందాలని ప్రణాళిక వేసుకున్నట్లు వెల్లడించారు.

అరెస్టయిన నిందితుల వివరాలు

1. కుమ్మరి నితిన్, 23 సంవత్సరాలు, హరిజనవాడ, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్.
2. తాండ్ర బాలకృష్ణ21సంవత్సరాలు, ఉప్పరపల్లి గ్రామం, షామీర్పేట మండలం, మేడ్చల్ జిల్లా.
3. జేజ అభినాష్, 21 సంవత్సరాలు, ఉప్పరపల్లి గ్రామం, షామీర్పేట మండలం, మేడ్చల్ జిల్లా.

గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు

గంజాయివంటిమాదకద్రవ్యాలఅక్రమ రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని పోలీసులు తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసినవారు పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారికి రూ.5,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు

# కోతులనడుమ గ్రామంలో అర్ధరాత్రి కిరాణా షాపులో దొంగతనం: పోలీసుల దర్యాప్తు



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

ఎల్కతుర్తి మండలం పరిధిలోని కోతులనడుమ గ్రామంలో అర్ధరాత్రి వేళ దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామానికి చెందిన భాష బత్తిని మల్లయ్య అనే వ్యాపారి కిరాణా షాపును లక్ష్యంగా చేసుకుని ఈ చోరీకి పాల్పడ్డారు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి సుమారు రెండు గంటల సమయంలో గుర్తుతెలియని దొంగలు కిరాణా షాపు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. షాపులో ఉన్న విలువైన వస్తువులను మరియు నగదును అపహరించుకుపోయారు.ఈ సంఘటనపై సమాచారం అందుకున్న ఎల్కతుర్తి పోలీసులు వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును మరియు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రాథమిక విచారణ (ఎంక్వైరీ) చేపట్టారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరుపై ఆరా తీస్తున్నారు. అర్ధరాత్రి వేళ జరిగిన ఈ చోరీ ఘటనతో కోతులనడుమ గ్రామ ప్రజలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. పోలీసులు గ్రామంలో రాత్రి గస్తీని మరింత ముమ్మరం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అనాథ బాలికకు అన్నగా అండ.. కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ భరోసా



**మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

కేసముద్రం, అక్టోబరు 12: కన్నవారికి దూరమై , నాయనమ్మే సర్వస్వంగా బతుకుతున్న ఆ బాలికకు ఆ ఆసరా కూడా దూరమైంది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బొద్దుల అఖిలకు కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరుసమ్మయ్యగౌడ్అండగానిలిచారు.'నువ్వుఒంటరిదానివి కాదు..నీకుఅన్నగానేనున్నా'అంటూఆప్యాయంగా భరోసానిచ్చారు.అంతటితోఆగకుండాఆకుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బొద్దుల అఖిల జీవితం చిన్ననాటి నుంచే విషాదాలతో నిండిపోయింది. అఖిల తల్లి,తండ్రి బొద్దుల శ్రీనివాస్ రెండేళ్ల వయసులోనే దూరమై కన్నవారి ప్రేమను కోల్పోయి అనాథలాగా మిగలాగా అప్పటి నుంచి నాయనమ్మ స్వరాజ్యం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ అఖిలను అల్లారుముద్దుగా పెంచి పోషించింది. తనకు ఉన్నదంతా మనవరాలి భవిష్యత్తేనని భావించి, ఆమె చదువుకు అండగా నిలిచింది.నాయనమ్మ ప్రోత్సాహంతో చదువులో రాణించిన అఖిల కాట్రపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ప్రస్తుతం వరంగల్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ విద్యాసంస్థలో ఉన్నత విద్య అభ్యసిస్తోంది. ఇలాంటి సమయంలో నాయనమ్మ స్వరాజ్యం మరణించడంతో అఖిలకు దిక్కెవరనే ప్రశ్న ఎదురైంది. తనను కంటికి రెప్పలా కాపాడిన నాయనమ్మ దూరం కావడంతో ఆ బాలిక కన్నీరుమున్నీరైంది.సర్వస్వం నాయనమ్మే అనుకొని బ్రతుకుతున్న అఖిల చివరకు ఆమెకే తలకొరవి పెట్టాల్సిన కన్నీటి సముద్రం లో పడేసాడు దేవుడు అని గ్రామ ప్రజలు పాప ను చూసి కన్నీటి పర్యంతం అవుతున్నారు దీనితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయిఅఖిలకు అన్నగా అండగా సమ్మయ్య గౌడ్ అఖిల నాయనమ్మ స్వరాజ్యం మరణవార్త ను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జల్లే యాకంభ్రం, ప్రభాకర్ ద్వారా తెలుసుకున్న కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే కాట్రపల్లి గ్రామానికి చేరుకున్నారు. నాయనమ్మను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అఖిలను పరామర్శించి ధైర్యం చెప్పారు. 'నువ్వు ఒంటరిదానివి కావు.. నీకు ఒక అన్నగా నేను అండగా ఉంటాను. నీ చదువు, భవిష్యత్తు విషయంలో నీకు తోడుగా నిలుస్తాను'అంటూభరోసానిచ్చారు.అంతేకాకుండాఆకుటుంబానికిఒకక్వింటాల్‌బియ్యం,రెండునెలలకుసరిపడానిత్యావసర సరుకులనుఅందజేశారు.ఆపదలోఉన్నకుటుంబానికితక్షణసహాయంఅందించడంతోపాటుబాలికభవిష్యత్తుపైభరోసాకల్పించారు.గ్రామపెద్దలు,కులసంఘంనాయికులతోకలిసిఅంత్యక్రియలనిర్వహణలోనూభాగస్వామ్యమయ్యారు.ధనముంటే సరిపోదు.. ఆపదలో ఆదుకునే గుణముండాలి.

ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రు నాయక్ మాట్లాడుతూ, కేవలం ధనం ఉంటే సరిపోదని, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే మంచి మనసు ఉండాలని పేర్కొన్నారు. నాయనమ్మను కోల్పోయి అనాథగా మిగిలిన బాలికకు అన్నగా అండగా నిలవడంతో పాటు, ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ సేవాభావాన్ని అభినందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

సర్పంచ్ ఎదురబోయిన సురయ్య,జల్లె యాకాంభ్రం మాట్లాడుతూ మన కేసముద్రం లోనే కాకుండా మండలం లోని అన్ని గ్రామాల్లో ఏ కాదుభీదవాడి ఇంట్లో విషాదం జరిగినా, ఆపదలో ఉన్నా సమ్మిగౌడ్ దృష్టికి తీసుకెళ్లండి అనే రీతిలో సమ్మిగౌడ్ సేవలు ఉన్నాయని,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న సమ్మన్న సేవలు మరువలేనివి అన్నారు..అఖిలకు భవిష్యత్తులోనూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. నాయనమ్మను కోల్పోయిన బాలికకు ఆప్యాయతను పంచుతూ, ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ స్పందనపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య ఉపసర్పంచ్ షాగంటి యాదగిరి, సిరికొండ మల్లయ్య, పుట్ట ప్రభాకర్, జాటోత్ లక్ష్మణ్, రుద్ర యాదగిరి, దాసరి శ్రీనివాస్, బేతూ సత్యం, సాంబారి వీరాస్వామి, కర్పూరపు వెంకటేశ్వర్లు, నల్లగొప్పుల సాయిలు, బోదాసు చంద్రయ్య, సిరికొండ వెంకన్న, అడప రవీందర్, ఓర్సు ముత్తయ్య, నాయిని స్వామి, యెడల్లి దేవరాజు,దేవులపల్లి కట్టయ్య,జినుకల శ్రావన్, నూణావత్ మాను, పాలికోజు బీష్మచారి మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పద్మశాలి కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మైతపుర్ గానేగుట్ట పై వున్నా మహాలక్ష్మి అవతారంలో కనకదుర్గమ్మ
## శ్రీగిరిగుట్టపై 200 మంది మాత లచే కుంకుమార్చన





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం లోని మహితాపూర్ గన్నెగుట్టపై ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో దుర్గ సరోన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఈరోజు ఏడవ రోజు కనకదుర్గమ్మ అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అందంగా అలంకరణ చేసి వచ్చిన భక్తులకు దర్శనాన్ని కలిగించారు ఈరోజు ఆలయంనందు 200 మాతల,మహిళలచే కుంకుమ పూజ ఆలయ ప్రధాన అర్చకులు క్యాసినురి మఠం జగదీశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులుఈశ్వర్ రంజిత్ పర్యవేక్షణలో కుంకుమ పూజను 200 మాతలచే ఘనంగా నిర్వహించారు ఈరోజుకుంకుమ పూజలో వచ్చిన మాతలందరికీ గ్రామానికి చెందిన మిట్టపల్లి శ్రీధర్ ఇందు దంపతులచే ఉచితంగా కుంకుమ పూజ సామాగ్రి అందజేశారు అలాగే కనకదుర్గమ్మ అమ్మవారి మహాలక్ష్మి అమ్మవారికి దొంగలింగారెడ్డి కవిత దంపతులపట్టుచీరనుఅందజేశారు దేశవ్యాప్తంగా నవదుర్గలలో ఒకటైన కాలరాత్రి దేవిని పూజిస్తారు ఈ రోజున దుర్గమను అష్టలక్ష్ముల స్వరూపమైన మహాలక్ష్మి గా అలంకరిస్తారు

ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే దరిద్రం తొలగిపోయి దాన ధాన్యాలు వ్యాపార అభివృద్ధి కలుగుతుందని భక్తుల అపార నమ్మకం కొన్ని సంవత్సరాలలో ఏడవ రోజు మూల నక్షత్రం తిథిని చూసి అమ్మవారిని చదువుల తల్లి అయిన సరస్వతి దేవిగా అలంకరించి అక్షరాభ్యాసాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని ప్రముఖ ఆలయాలలోముఖ్యంగావిజయవాడఇంద్రకీలాద్రి పై సాంప్రదాయాన్ని బట్టి అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా లేదా సరస్వతి దేవిగా మూల నక్షత్రం స్థితిని బట్టి భక్తులకు దర్శనమిస్తారు

దట్టమైన చీకటి నల్లని శిరోధం విరబోసిన జుట్టు భయంకరమైనమూడుకర్నూలుశ్వాసపేర్చినప్పుడు ముక్కురంధ్రాలనుండిఅగ్నిజ్వాలలువచ్చేరూపంఈ రోజు కనకదుర్గమ్మఅమ్మవారికాలరాత్రిదేవి అమ్మవారుగాడిదనువాహనంగాచేసుకొనినాలుగు చేతులలోఖడ్గంలోహపుముళ్ళధరించిభయంకరం గాకనిపించినప్పటికీభక్తులకుశుభాలనుప్రసాదించే తల్లి కాబట్టి ఈమెను శాభాంబారి అని కూడా పిలుస్తారు. చీకటిని అజ్ఞానాన్ని భయాలను మరియు గ్రహదోషాలను ముఖ్యంగా సనిగ్రాహ దోషాలను తొలగించడానికి కాలరాత్రి దేవిని ఆరాధిస్తారు అమ్మవారికి బెల్లం లేదా బెల్లంలో చేసిన పిండివంటలను నైవేద్యంగా సమర్పిస్తారు

ఈరోజు కనకదుర్గమ్మ అమ్మవారి లో జరిగిన కుంకుమార్చనలో 200 పైగా మాతలచే ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు ఈ కుంకుమార్చన పూజా కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు మాతలు, రాయికల్ మండలంలోని వివిధ గ్రామాలప్రజలుమరియు చుట్టుప్రక్క మండలాలను కోరుట్ల మల్లాపూర్ మేడిపల్లి మండలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు భక్తులు 2000 మందిపైగా వచ్చి దర్శన సౌభాగ్యం కల్పించారు భవాని దీక్ష స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈరోజు వచ్చిన భక్తులందరికీ గ్రామంలో ఉన్న వై ఏఫ్ వై యూత్ వారు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు

# డిండి. ఆర్.టి. ఐ. ఏ. ఎస్. నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక
## నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు

**డా. కొర్ర కిషన్ నాయక్ నల్గొండ జిల్లా (డిండి ప్రాజెక్టు)**
ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

నాగర్ కర్నూల్ జిల్లాలో సమాచార హక్కు చట్టం-2005పై వదలకుఅవగాహన కల్పించడం. పారదర్శక పాలనను ప్రోత్సహించడం. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి లక్ష్యంతో రైతు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ (ఆర్. టి .ఐ ఏ. ఎస్.) ఆధ్వర్యంలో గుండ్లపల్లి (డిండి ప్రాజెక్ట్) ఐ బి గెస్ట్ హౌస్ లో జిల్లా నూతన కమిటీసభ్యులుఎంపిక కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.టి.ఐ.ఏ.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం -2005 ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న హక్కులపై అవగాహన కల్పిస్తూ. చట్ట పరిధిలో సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలనిసభ్యులకుసూచించారుడా.ఎం.డిజిలాని పాల్గొన్నారు. నూతనంగా నియామక ఉత్తర్వులు స్వీకరించిన నాగర్కర్నూల్ జిల్లా కమిటీ సభ్యులు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా అధ్యక్షులు : కటికర్ల లింగమయ్య జిల్లా ఉపాధ్యక్షులు : దర్శ రామకృష్ణ జిల్లా ప్రచారకార్యదర్శి :కొంపల్లి వేణుగోపాల్.అచ్చంపేటనియోజకవర్గంఉపాధ్యక్షులు: కొత్త కిరణ్ కుమార్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి : సంతోష్ నియోజకవర్గ కార్యదర్శి: దొడ్ల పరమేష్ యాదవ్ నియోజకవర్గ కార్యదర్శి : చంద్రశేఖర్ ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంస్థఅనుగుణంగా పనిచేస్తూ సమాచార హక్కుచట్టంపైప్రజల్లోచైతన్యంపెంపొందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు ప్రజలకు చట్టపరమైనమార్గంలోసమాచారాన్నిపొందడంలో అవగాహనకల్పించడంలో.ప్రభుత్వకార్యాలయంలో పారదర్శకతమరియుజవాబుదారుతనాన్ని ప్రోత్సహించడంవంటికార్యాలయాలకుప్రాధాన్యత ఇవ్వాలనికోరారుఈకార్యక్రమంలో(ఆర్.టి .ఐ.ఏ.ఎస్) ప్రతినిధులు జిల్లా మరియు నియోజకవర్గ కమిటీ సభ్యులు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎల్ నీ నో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత




- ఫామ్ పాండ్స్ నిర్మాణంతో రైతులకు ప్రయోజనం
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

ఎల్ నీ నో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించేందుకు నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులు సూచించారు.

శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎంపీడీవో లు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల తో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..వీబీజీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు ఉపయోగపడే నీటి గుంతలు, ఫామ్ పాండ్స్, వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు వంటి పనులను చేపట్టడం ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు సహజ వనరుల సంరక్షణకు తోడ్పడలన్నారు.

ఎల్ నీ నో ప్రభావం వల్ల తలెత్తే వాతావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గోకవరం దేవిచౌక్ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారి దంపతులు..
## పూర్ణకలశంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, కంబాల శ్రీనివాసరావు, కూటమి నాయకులు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరందేవిచౌక్లోకొలువైనశ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి24వశరన్నవరాత్రిమహోత్సవాల సందర్భంగా జగ్గంపేటఎమ్మెల్యేజ్యోతునెహ్రూగారుతనసతీమణి తోకలిసిశనివారంఅమ్మవారినిదర్శించుకున్నారు. ఈసందర్భంగాఆలయంలోఅమ్మవారినిదర్శించుకుని,ప్రత్యేకపూజలునిర్వహించిఅమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారిదంపతులకుఆలయఅర్చకులు పూర్ణకలశంతో స్వాగతం పలికారు.

వారితోపాటువిశ్వహిందూధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసరావు గారు, కూటమి నాయకులు, ఆలయ సేవలు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు.



# జగిత్యాల లో శ్రీ గాయత్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో కమల అర్చన పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న అడువాల జ్యోతి లక్ష్మణ్



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:



జగిత్యాల పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈసందర్భంగాశుక్రవారంసాయంత్రం నిర్వహించినకమలఅర్చన పూజా కార్యక్రమంలో జగిత్యాల మాజీమున్సిపల్చైర్పర్సన్అడువాలజ్యోతిలక్ష్మణ్పాల్గొనిఅమ్మవారినిదర్శించుకున్నారు

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొనడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వ్యాధిగ్రస్తులకు అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. హాజరు పట్టికను, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను, లక్ష్యాల సాధన పురోగతిని పరిశీలించారు.

జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని మరియు సిబ్బందిని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణ, చిన్నపిల్లల సంపూర్ణ టీకాల కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ వంటి ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు.

# మహబూబాబాద్ మున్సిపాలిటీ
## 16వ వార్డు లో రూ.4 కోట్లతో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

మహబూబాబాద్ పట్టణంలోని 16వ వార్డు, ఏటిగడ్డ తండా సమీపంలోని మున్నేరు వాగు వద్ద రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,మున్సిపల్ చైర్పర్సన్ గు గులోతు జ్యోతి రమేష్మున్సిపల్ వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా, సౌకర్యవంతంగా నిర్వహించుకునేందుకు బతుకమ్మ ఘాట్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. మున్నేరు వాగు పరిసరాల్లో ఈ ఘాట్ నిర్మాణం పూర్తయితే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, తెలంగాణ పూల పండుగైన బతుకమ్మ వైభవాన్ని మరింత చాటిచెప్పేందుకు ఈ నిర్మాణం దోహదపడనుంది.

16వ వార్డు ప్రజల అవసరాలు, మహిళల సౌకర్యాలు, స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపట్టడం స్వాగతించదగిన పరిణామం. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే ఇలాంటి నిర్మాణాలు పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు

పట్టణంలో ఔటర్ రింగ్ రోడ్డుకు 350 కోట్లు, తాగునీటి అవసరాల కోసం రూ.20 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.69 కోట్లు, విద్యారంగ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్ మాట్లాడుతూ, 16వ వార్డు ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం, మహిళలు పండుగలను సంతోషంగా జరుపుకునేందుకు అవసరమైన వసతులు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు..

బతుకమ్మ ఘాట్ నిర్మాణం పూర్తయితే వార్డు ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

రూ.4 కోట్లతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ మహబూబాబాద్ పట్టణ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలవనుంది. ఈ నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వినోద్ కుమార్ డి ఈ ఉపేందర్ ..ఏ ఈ కుమార్

15వ వార్డు కౌన్సిలర్ బానోత్ బాబు 2వ వార్డు కౌన్సిలర్ అంబాల శివ

3వ వార్డు కౌన్సిలర్ కొరవి రజీత, బోళ్ల రాజు, పద్మం ప్రవీణ్.నిమ్మల శ్రీను,ఎడ్ల రవి.ఖలీల్. గుగులోత్ వెంకటి.సిపిఎం పార్టీ ఒన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, బానోత్ ప్రకాష్, లక్ష్మయ్య, లింగ, సారయ్య, సుమన్, సాయి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## " పైన పటారం ....లోన లొటారం "



ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం...

పైకి చాలా చాలా గొప్పగా ఆడంబరంగా, అతిశయంగా కనపడుతూ.... లోపల మాత్రం ఏమీ లేకుండా ఉండటాన్నే " పైన పటారం లోన లొటారం " అంటారు.

ఈ రోజుల్లో మనుషులు తాము జీవించడం కంటే ఇతరుల కోసం బ్రతకటం, ఇతరుల కోసం మాట్లాడటం , ఇతరుల కోసం ఆడంబరాలకు పోవడం బాగా ఎక్కువైంది. కొందరు సమాజంలో తమకంటూ ప్రత్యేకత ఉన్నదని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. వారికి ఏమీ రాకున్నా మహాకవులమని చెప్పుకుంటూ తిరుగుతారు. సన్మానాలు పొందుతారు. ఏమీ లేకున్నా మేము అంతవారం , ఇంతవారం అంటూ కోతలు కోస్తుంటారు. అప్పులు చేసైనా సరే, పెద్ద పెద్ద ఇళ్ళు కొనడం, ఆస్తులు ఏర్పరచుకోవడం, విలాసవంతమైన కార్లలో తిరగటం, ఖరీదైన బట్టలు ధరించటం , నగలు ధరించడం లాంటివి చేసి జనాల కళ్ళల్లో దుమ్ము కొడుతూ ఉంటారు. కొందరైతే చెల్లని చెక్కులు ఇచ్చి దానాలు చేయటం,

బినామీ భూములను దానం చేయడం లేదా అమ్మటం లాంటివి చేస్తూ సంఘంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్నారు. ఫేస్ బుక్, ఇన్స్టా గ్రామ్ లాంటి అంతర్జాల వేదికలపై రకరకాల ఫోటోలు పెట్టి తాము ఎంతో గొప్ప వారమైనట్లు కృత్రిమ హోదాను ప్రదర్శిస్తూ ఉంటారు.

ఇంకా కొంతమంది మాటల్లో ఎంతో సంస్కారవంతులుగా ,నీతిమంతులుగా నటిస్తూ లోపల మాత్రం కుళ్ళు, కుతంత్రాలు, స్వార్థంతో నిండి ఉంటారు.

బయట కనిపించే రూపానికి లోపల ఉండే గుణానికి ఎంతో వ్యత్యాసం ఉందని ఈ సామెత విశదీకరిస్తున్నది. మనం బయట ప్రపంచంలో ఎన్నో చూస్తున్నాం. ఎంతోమంది వేదికలపై గంటలు గంటలు మాట్లాడటం గురించి చూస్తున్నాం ,వింటున్నాం. చాలామంది వేదికల మీద నీతి నియమాల గురించి, సమాజ శ్రేయస్సు గురించి గంటలు తరబడి ఉపన్యాసాలు ఇస్తారు. కానీ వారి వ్యక్తిగత జీవితంలో లేదా వారి నిజ స్వరూపంలో తాము చెప్పే దానికి పూర్తిగా విరుద్ధంగా ప్రవర్తిస్తారు. కొంతమంది మాటల్లో ఆదర్శమూర్తులుగా ఉన్నా, ఇంటిలో వారి తీరు ఆ నాలుగు గోడలకే తెలుసు వారెంత క్రూరాత్ములని. ముసుగులో ఉన్న వారి అసలు రూపం బహిర్గతమైనప్పుడు, లోకం వారిని అసహ్యించుకుంటుంది. ఆ ప్రభావం వారి మీదే కాదు, అన్నెం పున్నెం ఎరుగని వారి కుటుంబ సభ్యుల పైన కూడా బాగా పడుతుంది. వారితో సంబంధం బాంధవ్యాలు పెంచుకోవటానికి భయపడతారు.

ఈ వ్యాసం యొక్క సారాంశం ఏమిటంటే....

కంటికి కనిపించే ప్రతిదీ నిజం కాదు. కేవలం బాహ్య రూపం, బాహ్య సౌందర్యాన్ని ఆడంబరాలని చూసి ఒకరి జీవితాన్ని అంచనా వేయకూడదు అనే సందేశాన్ని తెలియజేస్తున్నది. ప్రదర్శనల కోసం కాకుండా మనస్ఫూర్తిగా ,ప్రశాంతమైన నిజాయితీతో కూడిన జీవితాన్ని గడపటం ఉత్తమం అని ఈ వ్యాసం ద్వారా నేను తెలియజేస్తున్నాను. కపట ముసుగులు ధరించి బ్రతికే జీవితం ఎంతో కాలం సాగదు. ఎప్పటికైనా నిజం అనేది బయటపడక మానదు. కాబట్టి ఆడంబరాలకు, నటనకు దూరంగా ఉంటూ నిజాయితీతో కూడిన అంతరంగాన్ని కలిగి ఉండటమే మనిషికి నిజమైన అందమనే సత్యాన్ని గ్రహించాలి.

ఈ సామెత కేవలం మనుషుల తత్వాల మీదే కాదు.

నేటి వ్యాపార ప్రపంచానికి కూడా వర్తిస్తుంది. మార్కెట్లో అనేక వస్తువులు దొరుకుతున్నాయి .ఎంతో ఆకర్షణీయంగా రంగు రంగులుగా ఉంటాయి. ప్రకటనలు చూసి మనం ఆ వస్తువులను కొనుగోలు చేసి మోసపోతాం. వాడి చూస్తే గాని వాటిల్లోని నాణ్యత అర్థం కాదు. అందుకే మిత్రులారా ఏ పని చేసినా, ఏ వస్తువు కొన్నా, ఎవరిని నమ్మినా ఆచితూచి అడుగులు వేయాలి. బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

శశిబాల

## చెక్‌పవర్ పునరుద్ధరణ కోసం నిరాహార దీక్ష!

**ఎమ్మెల్యే ఒత్తిడితోనే చర్యలంటూ సర్పంచ్, ఉపసర్పంచ్ ఆరోపణలు.. వివిధ సంఘాల నాయకుల మద్దతు**
**అన్ని గ్రామ పంచాయతీలకు సమాన న్యాయం చేయాలి.. కలెక్టర్ భవేశ్ మిశ్రా జోక్యం చేసుకోవాలని నాయకుల డిమాండ్**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:





కల్లూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్ రద్దు వ్యవహారం రోజురోజుకూ ఉత్కంఠ రేపుతోంది. తమపై తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కల్లూరు గ్రామ సర్పంచ్ పెంట దశరథ్, ఉపసర్పంచ్ సూర్యవంశీ నారాయణరావు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఒత్తిడితోనే తమ చెక్‌పవర్‌ను రద్దు చేశారని వారు ఆరోపించారు. ఈ దీక్షకు పలు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు మద్దతు తెలిపారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

**రాజకీయ కక్షతోనే చర్యలా?**

గ్రామ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులను అధికారులు పరిశీలించిన తర్వాతే చెల్లింపులు జరిపామని సర్పంచ్ పెంట దశరథ్ గతంలో వెల్లడించారు. అయినప్పటికీ తమపై మాత్రమేచర్యలుతీసుకోవడం అన్యాయమని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. తాజాగా ఉపసర్పంచ్‌తో కలిసి నిరాహార దీక్షకు దిగడంతో ఈవ్యవహారంమరింతప్రాధాన్యతసంతరించుకుంది. ఎమ్మెల్యేపవార్‌రామారావుపటేల్‌తమకుఅనుకూలంగాలేనిప్రజాప్రతినిధులపైరాజకీయకక్షతోవ్యవహరించకుండా, గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని దీక్షకు మద్దతుగా వచ్చిన నాయకులు సూచించారు. చిన్నచిన్నరాజకీయవిభేదాలనుపక్కనపెట్టి,ప్రజలు ఎన్నుకున్నసర్పంచులు గ్రామాల అభివృద్ధికి పనిచేసేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై కూడా ఉందని పేర్కొన్నారు.

**సర్పంచులకు మార్గదర్శకాలు ఇవ్వాలి**

సర్పంచులు పరిపాలనలో ఏవైనా తప్పులు చేసినా, నిధుల వినియోగంలో నిబంధనలపై అవగాహన లోపించినా సంబంధిత అధికారులు వారికి స్పష్టమైనమార్గదర్శకాలు అందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామ పంచాయతీల్లో ఆర్థిక వ్యవహారాలపైవిచారణ జరిపేటప్పుడు పక్షపాతానికి తావులేకుండా, అన్ని గ్రామాల్లో ఒకే విధమైన ప్రమాణాలను పాటించాలని డిమాండ్ చేశారు. గ్రామాలఅభివృద్ధికోసంపనిచేసే ప్రజాప్రతినిధులకు నిబంధనలపై అవగాహన కల్పించడంతోపాటు, తప్పులు జరిగితే వాటిని సరిదిద్దుకునే అవకాశం కూడా కల్పించాలని కోరారు.

**దీక్షకు వివిధ సంఘాల మద్దతు**

కల్లూరు గ్రామ పంచాయతీ ఎదుట చేపట్టిన నిరాహార దీక్షకు ముధోల్ పీఏసీఎస్ చైర్మన్ అంబేకర్ సాయిరామ్, ఎంఈఎఫ్ జాతీయ నాయకుడు గైక్వాడ్ గంగాధర్, బీసీ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకట పోశెట్టి, హ్యూమన్ రైట్స్ నాయకుడుమహమ్మద్ ఖలీమ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తదితరులు మద్దతు తెలిపారు. పలువురుగ్రామస్తులుకూడాదీక్షలోపాల్గొనిసర్పంచ్,ఉపసర్పంచ్‌లకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల్లోఆర్థికలావాదేవీలపైవిచారణ జరపడం అధికారుల బాధ్యతేనని, అయితే ఆ ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలని అన్నారు. తప్పు చేసినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో సంబంధిత అధికారులపాత్రనుకూడాపరిశీలించాలని కోరారు.ఏఒక్కగ్రామానికో, ఏ ఒక్క ప్రజాప్రతినిధికో ప్రత్యేకంగా నిబంధనలు వర్తింపజేయకుండా అన్ని గ్రామ పంచాయతీలకు సమాన న్యాయం చేయాలని స్పష్టం చేశారు.

**కలెక్టర్ జోక్యంతోనే న్యాయం జరుగుతుందా?**

కల్లూరు సర్పంచ్ పెంట దశరథ్, ఉపసర్పంచ్ సూర్యవంశీనారాయణరావులచెక్‌పవర్‌ను పునరుద్ధరించే అంశంపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సమగ్రంగా పరిశీలించి న్యాయం చేయాలని దీక్షకు మద్దతు తెలిపిన నాయకులు కోరారు. గ్రామ పంచాయతీలో చేపట్టిన పనులు, వాటికి సంబంధించిన బిల్లులు, చెల్లింపుల రికార్డులను మరోసారి పరిశీలించి, బాధితుల వాదనను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కాగా, కల్లూరు గ్రామ పంచాయతీలో రూ.5.85 లక్షల నిధులను నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ కుటుంబ సభ్యుల ఖాతాకు మళ్లించినట్లు, మరో రూ.1.85 లక్షల నిధుల ఖర్చులోనూ నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు అధికారుల విచారణలో గుర్తించడంతో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్‌ను ఆరు నెలల పాటు నిలిపివేసినట్లు జిల్లా యంత్రాంగం గతంలో ప్రకటించింది. ఈ ఆరోపణలపై సర్పంచ్ తన వాదనను వినిపిస్తూ, రాజకీయ ఒత్తిడితోనే తమపై చర్యలు తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం నిరాహార దీక్షకు వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలపడంతో ఈ వ్యవహారం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది. జిల్లా కలెక్టర్ స్పందన, చెక్‌పవర్ పునరుద్ధరణపై తీసుకునే నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## కీసర ఇన్‌స్పెక్టర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

## రూ.2.28 కోట్లకు పైగా ఆస్తులు గుర్తించిన ఏసీబీ.. ఆరు ప్రాంతాల్లో సోదాలు



**రూ.7 లక్షల నగదు, 60 తులాల బంగారం స్వాధీనం**
**ఇప్పటికే లంచం కేసులో అరెస్టు.. చంచల్‌గూడ జైలులో ఉన్న అంజనేయులు**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

కీసర పోలీస్ ఇన్‌స్పెక్టర్ అంజనేయులుపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. ఆయన నివాసం, కార్యాలయంతో పాటు మరో నాలుగు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి, రూ.2.28 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. సోదాల్లో రూ.7లక్షలనగదు,60తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

సరూర్‌నగర్, ఎల్బీనగర్, పెరూర్, మిర్యాలగూడ ప్రాంతాల్లో రెండు ప్లాట్లు, రెండు ఇళ్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. మారుతి విటారా బ్రెజా కారు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా గుర్తించినట్లు సమాచారం. హాలియాలో మరికొన్ని వ్యవసాయ భూములు ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

ఇప్పటికే రూ.5 లక్షల లంచం కేసులో అరెస్టయిన అంజనేయులు ప్రస్తుతం చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో ఉన్నారు. తాజా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పీటీ వారెంట్‌పై ఆయనను కోర్టులో హాజరుపరిచేందుకు ఏసీబీ అధికారులు చర్యలు చేపట్టారు. అదనపు ఆస్తుల వివరాలపై విచారణ కొనసాగుతోంది.

## ఎల్కతుర్తి మండల ఇన్చార్జ్ తహసిల్దార్‌గా ఐఏఎస్ అధికారి రోహిత్ బాధ్యతల స్వీకరణ

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

తహసిల్దార్‌గా ఐఏఎస్ అధికారి రోహిత్ బాధ్యతలు స్వీకరించారు. ఐఏఎస్ శిక్షణలో భాగంగా (అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ) ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించారు.రానున్ననాలుగు వారాల పాటు ఆయన ఎల్కతుర్తిమండలతహసిల్దార్‌గా,ఎమ్మార్వో కార్యాలయ ఇన్చార్జ్‌గా ఇక్కడ సేవలందించనున్నారు.

బాధ్యతలుస్వీకరించినఅనంతరంఐఏఎస్అధికారిరోహిత్‌నుకాంగ్రెస్ పార్టీ నాయకులుమర్యాదపూర్వకంగా కలిసిఘనంగాసన్మానించారు.ఆయనకుశాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల సమస్యలపరిష్కారానికి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని వారు కోరారు.




ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనగరపు వెంకటేష్, eI జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్, కందుకూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పురపాలక సంఘం వైసీపీ చైర్ పర్సన్ అభ్యర్థిగా బదిరెడ్డి ఆశలత గోవిందు నామినేషన్ దాఖలు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

ఏలేశ్వరం పురపాలక సంఘం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థిగా బదిరెడ్డి ఆసలత గోవిందు శనివారం నామినేషన్ పత్రాలు సమర్పించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఏలేశ్వరం పట్టణం అభివృద్ధి చెందిందని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బదిరెడ్డి గోవిందుకు మద్దతుగా పట్టణంలోని పలువురు ముఖ్య నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు తరలివచ్చారు.ఇంచార్జులు, మహిళా విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రూ..300 కోట్లు వెచ్చిస్తే రూ.30 వేల కోట్ల ఆదాయం..అన్నారం సుందిల్ల వద్ద కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టాలి..

-నీటిని ఎత్తి పోసి రబీకి నీరు అందించాలి..
రైతుల ను ఆదుకోవాలి..అక్టోబర్ 31 వరకు సాగు నీరు విడుదల కొనసాగించాలి.. రోల్లవాగు 0.25 టీ ఏం సి నీటిని నింపాలి. రైతులను ఆదుకోవాలి..మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి..





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ తొలి చైర్పర్సన్ దావా వసంత సురేష్, రాయికల్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ కటకం రవీందర్, రాయికల్ బీ ఆర్ ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, బర్కాం మల్లేశం, ఎలిగేటి అనిల్, కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..

ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పాటు ఎందుకు..కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రేవంత్ రెడ్డి, విద్యుత్ సమీక్ష పై మాట్లాడినం.. రేవంత్ రెడ్డి అసమర్ధతతో..విద్యుత్ అధికారులపైచర్యలుతీసుకుంటాం..అనిహెచ్చరిస్తున్నారు. అధికారులు పనిచేయకుంటే బాధ్యత ఎవరిది.. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిది కాదా..రైతులు పంటలు ఎండిపోతుంటే మీ అసమర్ధను కప్పి పంచుకునేందుకు ఎదురు దాడి చేస్తున్నారు..తుమ్మ డి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మిస్తే బాగుంటది అని అనాడు కూడా పేర్కొన్నాను..

తుమ్మ డి హేట్టి బ్యారేజ్ నిర్మాణం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రధాన అంశం

మూడేళ్లు గడిచిన మూడు తట్టాల మట్టి అయినా ఎతిపోసారా..అని ప్రశ్నించారు.

ఎల్ నినో ప్రభావం ఇతర రాష్ట్రాల్లో కూడా ఉండొచ్చు..కానీ తెలంగాణ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం అధిగమించే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు..

కెసిఆర్ ముందు చూపుతో కరువు సమయంలో దిగువ నుండి ఎగువకు నీరు ఎత్తిపోసేలా ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు.మేడిగడ్డ ను వినియోగంలోకి తీసుకువస్తే కెసిఆర్ కు ఎక్కడ పేరు వస్తాధో అని మర్మమతులు చేపట్టలేదు.

ఇప్పటికే లక్షలాది క్యూసెక్కుల నీరు వృథా గా పోయింది..ఇకనైనా కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టండి..నెల రోజుల్లో 100 కోట్లతో కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టవచ్చు.

రెండో పంట రబీకి ప్రభుత్వం చేతులు ఎత్తివేసినట్లు కనపడుతోంది..మరో ఆరు నెలలు ప్రవాహం ఉండే అవకాశం ఉంది..

అన్నారంసుందిల్లబ్యారేజ్‌వినియోగించవచ్చు..అసవరమైతే మరో కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టండి..మేడిగడ్డ అన్నారం సుందిల్ల ను రెండు భాగాలుగా విభజించాలి..

మేడిగడ్డ బ్యారేజ్ కొంత మరమత్తు అవసరం..

కానీ అన్నారం, సుందిల్ల బ్యారేజ్ లను తక్షణం వినియోగంలోకి తీసుకురావచ్చు

అని కేంద్ర జలవనరుల శాఖ నివేదిక సమర్పించి రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వంనిర్లక్ష్యంగావ్యవహరిస్తోంది..

50 నుండి 100 కోట్ల తో కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టి, నీటిని ఎగువకు తరలిస్తే వంద లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది.

మేడిగడ్డ కు సంబంధం లేకుండా ప్రభుత్వం కేవలం 200 నుండి 300 కోట్లు వెచ్చిస్తే కన్నెపల్లి వద్ద కాపర్ డ్యాం, 93.5 మీటర్ల లెవెల్ లో నీటిని ఎత్తి పోయవచ్చు..రెండో పంట రబీ, గోదావరి పరివహక ప్రాంతం, ఎత్తిపోతల ద్వారా సుమారు 15 నుండి 20 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది.

రూ.300 కోట్లు వెచ్చిస్తే 30 వేల కోట్ల దిగుబడి పొందవచ్చు..రేవంత్ రెడ్డి తెల్లారీ లేస్తే కేసీఆర్ ను తిట్టడమే.. పనిగా పెట్టుకున్నాడు.అసెంబ్లీ కి రమ్మంటాడు..శాసన సభకు వద్దామంటే అడుగుపెట్టనీయడం లేదు..కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని 7 వేల మెగా వాట్ ల విద్యుత్ సామర్థ్యాన్ని 20 వేల కు పెంచారు.ఇంధన నిల్వలు సమకూర్చుకోలేక మీ అసమర్థ తను కప్పి పుచ్చుకోవడానికి అధికారుల నౌకరీ తీస్తే స్త అంటున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు...

రోళ్ళ వాగు లో 0.25 టీ ఏం సి నీటిని నింపితే బీర్పూర్, ధర్మపురి మండలాలకు సాగు నీరు అందే అవకాశం ఉంది.కెసిఆర్ దేశంలో ఎక్కడ లేనివిధంగా 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేశారు..

కాంగ్రెస్ పాలనలో విద్యుత్ ఎప్పుడూ వస్తుందో ఎప్పుడూ పోతుందో తెలియడం లేదు..

అప్పుడుఏంమాట్లాడారు ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారు అని లక్ష్మణ్ కుమార్ అంటున్నారు.. మేము అప్పుడు ప్రజల పక్షమే.ఇప్పుడు ప్రజల పక్షమే..

లక్ష్మణ్ కుమార్ పదవి రాగానే అంత మంచిగానే ఉందంటే ఎలా..ప్రజా కోణంలో ఆలోచనల చేయాలి.

అసెంబ్లీ సాక్షి గా రేవంత్ రెడ్డి ఎర్రవల్లి లో భూమి కబ్జా అంటూ ఆరోపణలు చేసి నెల రోజులు గడుస్తుంది..సెంటు భూమి వెలికి తీసిండా..రేవంత్ రెడ్డి నోరు మూతపడింది..

భూ కబ్జా మాట పోయింది.. ఇప్పుడు కొత్తగా కేసీఆర్ పాండురంగ చెరువు నీలు వాడుకుంటున్నారు అంటున్నాడు..

పంట సాగుకు రైతు నీరు ఉపయోగించుకోవడం కూడా తప్పేనా..

తెలంగాణ రాష్ట్రంలోని చెరువులు అన్ని కేసీఆర్ మిషన్ కాకతీయ కింద 20 వేల కోట్లు వెచ్చించి, చెరువులు మరమత్ చేసి పునరుద్ధరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో ఒక్క చెరువు అయినా మరమత్తు చేసిందా...

జగిత్యాల మోతే చెరువు మత్తడి తెగిపోయి నాలుగేళ్లు అయినా ఒక్క రూపాయి విడుదల చేయలేదు..

కేసీఆర్ ఒక రైతు బిడ్డా..

ఫామ్ హౌస్ అంటే వ్యవసాయ క్షేత్రం.. వ్యవసాయం పై మక్కువ తో పొలం దగ్గర ఇల్లు కట్టుకున్నాడు...వ్యవసాయం చేయడం కూడా తప్పేనా..

రేవంత్ రెడ్డి తాను భూముల బ్యారగాన్ని అని ఆయనే చెప్పుకున్నాడు.ఎన్నికల వాగ్దానాలతో ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి... పూర్తిగా విస్మరిస్తే ప్రశ్నించకూడదా.. అని నిలధీశారు

రేవంత్ రెడ్డి ఒకప్పుడు సోనియా గాంధీ బలి దేవత అన్నాడు..పార్టీ ఫిర్యాయిస్తే రాళ్లతో కొట్టాలి అన్నాడు..

ఇప్పుడు ఫిరాయించిన వాళ్లను సంకలో పెట్టుకున్నాడు..

టీడీపీ కి తెలంగాణ లో భవిషత్ లేదు.. కాంగ్రెస్ లో చేరుతున్న అని రేవంత్ రెడ్డి అన్నాడు.. కాంగ్రెస్ లో చేరి కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ పార్టీ నీ పచ్చ కాంగ్రెస్ చేస్తున్నాడు..పంటలకు సాగు నీటిని అక్టోబర్ 31 వరకుకొనసాగించాలి..రోళ్ళవాగుగేట్లుబిగించారు..మంత్రివట్టి మాటలు కట్టిపెట్టి 0.25 టి ఎం సి నీటిని నింపాలి..పంటలసాగుకు12 గంటల విద్యుత్ ఉదయం 6గంటలురాత్రిఆరుగంటలుసరఫరా చేయాలి..కన్నెపల్లి, అన్నారం సుందిల్ల వద్ద కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టాలి..

కవలం 300 ల కోట్లతో తెలంగాణ రాష్ట్రానికి 30 వేల కోట్ల సంపదల్ని ఆర్జించవచ్చు..

రబీకి పంట సాగుతో రైతులు, రైతు కులీలకు ఉపాధి లభిస్తుంది..ఇప్పటికే రెట్టింపు అయిన నిత్యసవర ధరలు అదుపు చేసే అవకాశం ఉంది.. నిర్మాణాత్మక సలహా ఇస్తున్నాం.. కన్నెపల్లి, సుందిల్ల సందర్శించి, పరిశీలించి,, రైతులను ఆదుకోవాలి..

కార్యక్రమంలో గోపి రాజిరెడ్డి, బత్తిని నాగరాజు, ఏనుగంటి రవి, మహేష్ గౌడ్, మంద రమేష్, ఆనంద్ రావు,సంతోష్, సాగర్, పాల్గొన్నారు

## సంగీత దర్శకుడు దేవా మృతిపై ఉపరాష్ట్రపతి సంతాపం

## 'గానా' పాటలతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారన్న సి.పి. రాధాకృష్ణన్



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

ప్రముఖ సంగీత దర్శకుడు దేవా మృతి పట్ల భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం తమిళ సినీ, సంగీత రంగాలకు తీరని లోటని సంతాప సందేశంలో పేర్కొన్నారు.విలక్షణ సంగీత శైలి, ప్రజల జీవితాలు, భావోద్వేగాలను ప్రతిబింబించే ప్రసిద్ధ 'గానా' పాటలతో దేవా తమిళ చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు పొందారని ఉపరాష్ట్రపతి కొనియాడారు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో 400కు పైగా చిత్రాలకు సంగీతం అందించి భారతీయ సినిమాకు విశేష సేవలందించారని గుర్తుచేశారు.దేవా అందించిన మధురమైన స్వరాలు, 'గానా' సంగీతానికి చేసిన ప్రత్యేక కృషి తరతరాల సంగీతాభిమానుల హృదయాల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సినీ ప్రముఖులు, సంగీతాభిమానులకు ఉపరాష్ట్రపతి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విజయ్ దేవరకొండ "రౌడీ జనార్ధన" మూవీ నుంచి హీరోయిన్ కీర్తి సురేష్ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న క్రేజీ మూవీ "రౌడీ జనార్ధన". స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రవికిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. కీర్తి సురేష్ నాయికగా నటిస్తోంది. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా "రౌడీ జనార్ధన" సినిమా రూపొందుతోంది.

ఈ రోజు హీరోయిన్ కీర్తి సురేష్ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు బర్త్ డే విశెస్ చెబుతూ "రౌడీ జనార్ధన" సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో కీర్తి సురేష్ ట్రెడిషనల్ లుక్ లో బ్యూటిఫుల్ గా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. "రౌడీ జనార్ధన" సినిమాను సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు రౌడీ ఫ్యాన్స్ తో పాటు మూవీ లవర్స్ వెయిట్ చేస్తున్నారు. ఈ డిసెంబర్ లో ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

నటీనటులు – విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్, తదితరులు

టెక్నికల్ టీమ్

-------------------------

ప్రొడక్షన్ డిజైనర్ – డినో శంకర్
డీవోపీ – ఆనంద్ సి చంద్రన్
బ్యానర్ – శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్
ప్రొడ్యూసర్స్ – దిల్ రాజు, శిరీష్
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)
స్టోరీ డైరెక్షన్ – రవికిరణ్ కోలా

## యూట్యూబ్ సెన్సేషన్ అజయ్ (ఏయ్ జూడ్) హీరోగా కొత్త సినిమా ప్రారంభం





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

యూట్యూబ్ సెన్సేషన్, 'ఏయ్ జూడ్'గా పాపులర్ అయిన అజయ్ హీరోగా తెరకెక్కనున్న కొత్త సినిమా నేడు అధికారికంగా ప్రారంభమైంది. రాము కొప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నెక్సస్ సినిమాస్, స్కైబ్లేజ్ సిల్వర్ స్క్రీన్ బ్యానర్లపై నెక్సస్ శ్రీధర్, దీపక్ ముస్త్యాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా, ఫహాద్ అబ్దుల్ మజీద్ సినిమాటోగ్రాఫర్‌గా, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

రామానాయుడు స్టూడియోస్‌లో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలతో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. ఈ వేడుకకు చిత్ర బృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు, ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. ప్రముఖ దర్శకుడు బి. గోపాల్ గారు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, దర్శకుడు హరీష్ శంకర్ గారు తొలి క్లాప్ ఇచ్చారు. దర్శకుడు బుచ్చిబాబు సానా గారు తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు.

ఈ ప్రారంభోత్సవ వేడుకకు బెజవాడ ప్రసన్న గారు, థామస్ రెడ్డి ఆదూరి, డా. పృథ్వీరాజ్ గారు (క్రాంతిదళ్), శ్రీనివాస్ దాసరి గారు (కలోజీ టీవీ), రఘు గంజి గారు (తొలి వెలుగు), బాబు దేగల గారు, సత్యం రాజేష్ గారు తదితర ప్రముఖులు హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

## అడెల్లి గంగనీళ్ల జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామ సమీపంలోని గోదావరి నది వద్ద నిర్వహించనున్న అడెల్లి మహాపోచమ్మ గంగనీళ్ల జాతర సందర్భంగా 250 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బందోబస్తు విధులకు కేటాయించిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బ్రీఫింగ్ సమావేశంనిర్వహించి, విధుల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, గోదావరి నది పరిసరాల్లో భద్రత, అవాంఛనీయ ఘటనల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో విధులు నిర్వహించాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణమే స్పందించాలని సూచించారు.

**భక్తులకు పోలీసుల ముఖ్య సూచనలు:**

– గోదావరి నదిలో స్నానం చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లకూడదు.

– పోలీసు సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలి.

– రద్దీ ప్రాంతాల్లో తోపులాటకు పాల్పడకుండా క్రమపద్ధతిలో ముందుకు సాగాలి.

– పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టకూడదు.

– వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదు.

– మద్యం సేవించి నదిలోకి దిగకూడదు. నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి వెళ్లకూడదు.

– అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలి.– నగలు, నగదు, మొబైల్ ఫోన్లు వంటి విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

భక్తులందరూ పోలీసులకు సహకరిస్తూ భద్రతా సూచనలు పాటించాలని, అడెల్లి మహాపోచమ్మ గంగనీళ్ల జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ , నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్‌తో పాటు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యానికి యువ దర్శకులు కదలాలి

## భారతీయ సినిమాకు హైదరాబాద్‌ను ప్రధాన కూడలిగా తీర్చిదిద్దుతాం: భట్టి విక్రమార్క









**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

యువ ఫిలిం మేకర్లు తమ సృజనాత్మకతతో సమాజాన్ని ఆలోచింపజేసే లఘు చిత్రాలను రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభం వంటి సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. బతుకమ్మ పండుగలో రంగురంగుల పూలు ఎలా విరబూస్తాయో, యువ ఫిలిం మేకర్ల జీవితాలు కూడా విజయాలతో అలా వికసించాలని ఆకాంక్షించారు. యువ దర్శకులు మంచి కథలతో ముందుకు వచ్చి, వినోదంతో పాటు సమాజానికి మేలు చేసే చిత్రాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను కేవలం తెలుగు చిత్ర పరిశ్రమకే పరిమితం చేయకుండా, భారతీయ సినిమాకు ప్రధాన కూడలిగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతలోని సినీ ప్రతిభను ప్రోత్సహిస్తూ, జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను ప్రముఖ సినీ గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవార్డ్స్--2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపమని అన్నారు. వివిధ రంగులు, సువాసనలతో కూడిన పూలు ఒకచోట చేరినట్లుగా సమాజంలోని భిన్న వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చే వేడుక బతుకమ్మ అని పేర్కొన్నారు. అందుకే ఈ పండుగ సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు.

**హైదరాబాద్‌ను భారతీయ సినిమాకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం**

తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లోనే ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులకు తగిన అవకాశాలు లేవనే అభిప్రాయం గతంలో ఉండేదని భట్టి విక్రమార్క అన్నారు. అయితే, ప్రస్తుతం తెలంగాణకు చెందిన పలువురు దర్శకులు, హీరోలు, నిర్మాతలు చిత్ర పరిశ్రమలో తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో సృజనాత్మకతకు కొదవలేదని, యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని చెప్పారు. హైదరాబాద్‌ను భారతీయ సినిమా పరిశ్రమకు ప్రధాన గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా రాష్ట్ర మంత్రివర్గం ఈ దిశగా ఆలోచనలు చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సినీ రంగ ప్రముఖులను హైదరాబాద్‌కు ఆహ్వానించడం, ఇక్కడ సినిమా రంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అనుకూల వాతావరణాన్ని కల్పించడం ద్వారా నగరాన్ని భారతీయ సినిమా రంగంలో కీలక కేంద్రంగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

**మూడు నిమిషాల్లో కథ చెప్పడమూ గొప్ప సృజనాత్మకతే**

యువ దర్శకుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ నిర్వహించడం అభినందనీయమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. మూడు గంటల సినిమాలో చెప్పగలిగే కథను కేవలం రెండు, మూడు నిమిషాల నిడివి ఉన్న షార్ట్‌ఫిల్మ్‌లో చెప్పడం ఎంతో సృజనాత్మకతతో కూడుకున్న విషయమని పేర్కొన్నారు. తక్కువ సమయంలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, తమ ఆలోచనను సమర్థంగా వ్యక్తీకరించగలిగిన యువ దర్శకులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీలో అవార్డులు అందుకోని వారి చిత్రాల్లోనూ మంచి ప్రతిభ కనిపించిందని పేర్కొంటూ, అవార్డు రాకపోయినంత మాత్రాన నిరుత్సాహపడవద్దని యువ ఫిలిం మేకర్లకు సూచించారు. భవిష్యత్తులో ఎవరు గొప్ప దర్శకులుగా ఎదుగుతారో ఇప్పుడే చెప్పలేమని, అందరూ తమ సృజనాత్మకతను కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువ దర్శకులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షార్ట్‌ఫిల్మ్‌లు, పాటలు, జానపద గీతాలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, వ్యాసాలు తదితర విభాగాల్లో మొత్తం 29 అవార్డులతో యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సంతోషకరమన్నారు. యువత రూపొందించిన షార్ట్‌ఫిల్మ్‌లను వీక్షించి, ప్రతిభావంతులను మరింతగా ప్రోత్సహించే అవకాశాలను పరిశీలిస్తానని తెలిపారు.

**వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

సినిమా వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించే సాధనంగా మారాలని భట్టి విక్రమార్క అన్నారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులు, సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, ఉష్ణోగ్రతల పెరుగుదల, వర్షపాతంలో మార్పులు ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడంలో యువ దర్శకులు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే కథలతో, ఆకట్టుకునే దృశ్యాలతో షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించి ప్రకృతి పరిరక్షణ, నీటి పొదుపు, పర్యావరణ సమతుల్యతపై చైతన్యం కల్పించవచ్చన్నారు. ఒక చిన్న గ్రామంలో జరిగే సంఘటన ఆధారంగా రూపొందించిన లఘు చిత్రం కూడా నేటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపగలదని చెప్పారు. యువ దర్శకుల చేతుల్లో సమాజాన్ని ఆలోచింపజేసే శక్తి ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

భవిష్యత్తులో నీటి లభ్యత కీలక సమస్యగా మారే ప్రమాదం ఉందని ఉప ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆహార ధాన్యాల లభ్యతతో పోలిస్తే తాగునీటి నిల్వలు, వాటి సంరక్షణపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపాతం పరిస్థితులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి ఆవిరి పెరుగుదల వంటి అంశాలు భవిష్యత్తులో నీటి వనరులపై ఒత్తిడిని పెంచవచ్చని పేర్కొన్నారు. మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా ఎలా కాపాడుకోవాలి, వర్షపు నీటిని ఎలా ఒడిసిపట్టాలి, ప్రకృతిని ఎలా పరిరక్షించాలి వంటి అంశాలను కథాంశాలుగా తీసుకొని షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించాలని యువ దర్శకులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో బాధ్యతాయుతమైన ఆలోచనలను పెంపొందించడంలో కళాకారులు, కథానాయకులు, ఫిలిం మేకర్లు కీలక పాత్ర పోషించగలరని చెప్పారు.

**విద్యుత్ పొదుపుపైనా చైతన్యం అవసరం**

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వాతావరణ మార్పుల ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించే కథాంశాలను కూడా యువ దర్శకులు ఎంచుకోవాలని సూచించారు. ప్రజల దైనందిన జీవితానికి ఉపయోగపడే సందేశాలను సృజనాత్మకంగా అందిస్తే షార్ట్‌ఫిల్మ్‌లు సామాజిక మార్పునకు దోహదపడతాయని పేర్కొన్నారు.

**కళలు, సృజనాత్మకతకు ప్రభుత్వ ప్రోత్సాహం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కళలు, సృజనాత్మకత పట్ల ఆసక్తి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో చదువుకున్న నేపథ్యంలో కళారంగంలోని ప్రతిభను ప్రోత్సహించే ప్రయత్నాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి అవకాశాలు కల్పించడం ద్వారా తెలంగాణ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే దర్శకులు, కళాకారులు ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు.

## ఇండియన్ సినిమాలో యాక్షన్ హీరో అంటే ఇకపై విజయ్ దేవరకొండ గురించే చెప్పుకుంటారు - సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

ఇండియన్ సినిమాలో యాక్షన్ హీరో అంటే ఇకపై విజయ్ దేవరకొండ గురించే చెప్పుకుంటారని అన్నారు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. విజయ్, రశ్మిక జంటగా నటించిన రణబాలి సినిమాను ఆయన వీక్షించారు. ఈ సినిమా చూసిన అనంతరం తన అనుభూతిని సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు సందీప్ రెడ్డి వంగా. రణబాలి సినిమాలో విజయ్ చేసిన యాక్షన్, ఫెరోషియస్ పర్ ఫార్మెన్స్ యూనిక్ గా ఉందని ఆయన తన పోస్ట్ లో పేర్కొన్నారు.

సందీప్ రెడ్డి వంగా స్పందిస్తూ – విజయ్...నీ యాక్షన్, ఫెరోషియస్ పర్ ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. స్క్రీన్ మీద నీ ఫైట్స్ చూస్తుంటే ఆ ఇంటెన్సిటీ ఫీల్ అయ్యాం. ఇకపై ఇండియన్ సినిమాలో యాక్షన్ హీరో అంటే నీ గురించే చెప్పుకుంటారు. కంగ్రాట్స్ విజయ్. ప్రేక్షకులు రణబాలి సినిమాను విజయ్ ఔట్ స్టాండింగ్ పర్ ఫార్మెన్స్ కోసం చూడాలి. రశ్మిక జయమ్మ పాత్రలో ఆకట్టుకుంది. ఆమె పాత్ర ఎంతో రియలిస్టిక్ ఫీల్ ను కలిగించింది. అజయ్ – అతుల్ మ్యూజిక్ మరో హైలైట్ గా నిలిచింది. చరిత్ర నుంచి ఇలాంటి ఒక నేపథ్యాన్ని ఎంచుకుని సినిమాగా రూపొందించిన డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ ప్రయత్నాన్ని అభినందిస్తున్నా. మన పాఠ్యపుస్తకాల్లో చెప్పని చారిత్రక అధ్యాయాన్ని రణబాలి చూపించింది. అన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహా చండీ హోమం



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఔషపూర్ శ్రీశ్రీశ్రీ అమ్మ దుర్గ భవాని అమ్మవారి ఆలయంలో మహా చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తులు హోమ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పుష్పాలతో అలంకరించిన అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి అభిషేకం, విశేష అలంకరణ, ఒడి బియ్యం సమర్పణ, మహా నైవేద్య నివేదన నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక ధర్మకర్త దేవులపల్లి శైలజ జ్యోతికుమార్ తెలిపారు. భక్తులు ఈ పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**తెలంగాణ సంస్కృతి, ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ ప్రతీక**
**- గౌరమ్మ ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 17:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి, ప్రకృతి ఆరాధనకు, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పూలతో బతుకమ్మను అలంకరించి గౌరమ్మను ఆరాధించడం ప్రకృతితో మనకున్న విడదీయరాని అనుబంధానికి ప్రతీక అని గవర్నర్ పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజల్లో భక్తిభావాన్ని, సాంస్కృతిక వారసత్వం పట్ల గౌరవాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. గౌరమ్మ దీవెనలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు.

# శిక్షణలో ఉన్న సివిల్ సర్వీసెస్ అధికారుల కోసం ప్రత్యేక వారసత్వ పర్యటన




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, వారసత్వ శాఖ ఆధ్వర్యంలో శిక్షణలో ఉన్న సుమారు 170 మంది సివిల్ సర్వీసెస్ అధికారుల కోసం శనివారం ప్రత్యేక వారసత్వ పర్యటన నిర్వహించారు. ఈ పర్యటన చారిత్రక కట్టడం చార్మినార్ వద్ద ప్రారంభమై, ప్రసిద్ధ చారిత్రక భవనం చౌమహల్లా ప్యాలెస్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు హైదరాబాద్ నగర చరిత్ర, విశిష్ట నిర్మాణ శైలి, గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకునే అవకాశం లభించింది. హైదరాబాద్ నగర సాంస్కృతిక గుర్తింపులో ఈ చారిత్రక కట్టడాల ప్రాధాన్యతను, వాటి చారిత్రక నేపథ్యాన్ని శిక్షణలో ఉన్న అధికారులకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక సంపదపై అవగాహన కల్పించడంతో పాటు, రాష్ట్ర పర్యాటక ప్రాధాన్యతను చాటిచెప్పేందుకు అధికారులకు

# సైబర్ ఆర్థిక మోసాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలనపై సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
నిర్మల్ ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత, ఇసుక అక్రమ రవాణా నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పట్టణాల్లో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వ్యాపార సముదాయాల్లోపార్కింగ్సదుపాయాలుఉండేలాచూడాలని సూచించారు.రహదారులపైఆక్రమణలనుతొలగించాలని, పశువులనురోడ్లపైవదిలేయజమానులపైనిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని, జాతీయ రహదారులపై ప్రమాదకరంగా వాహనాలను నిలిపే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కమిటీలు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక వేలం నిర్వహిస్తే సహించబోమని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపడుతోందని ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో గంజాయి సాగు, విక్రయాలను అరికడుతూ, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.సమావేశంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాల నివారణపై రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు. "మోసానికి పూర్తిగా అడ్డుకట్ట వేద్దాం", "ఆగండి - ఆలోచించండి - వ్యవహరించండి" అనే సందేశాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని కాల్స్, అనుమానాస్పద లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీ, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైతే వెంటనే 1930 సహాయ కేంద్రానికి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవరావు, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు సర్పంచ్ చెక్ పవర్ ఫ్రీజ్ చేయడంపై బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవేదన

## సర్పంచ్ చెక్ పవర్ పునరుద్ధరించాలని డిమాండ్ - లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
కుంటాల మండలంలోని కల్లూరు గ్రామ సర్పంచ్ పెంట దశరథ్, ఉప సర్పంచ్ చెక్ పవర్ ను ఆరు నెలల పాటు ఫ్రీజ్ చేయడంపై బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకేట పోశెట్టి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ జిల్లా అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు.ఈ రోజు కల్లూరు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు అవగాహన లోపంతో తెలిసో తెలియకో కొన్ని పొరపాట్లు జరిగి ఉంటే, వాటిపై తగు వివరణ కోరాల్సిన అవసరం ఉందన్నారు. తనపై వచ్చిన ఆరోపణలపై కల్లూరు సర్పంచ్ దశరథ్ వివరణ ఇచ్చినా, దానిపై న్యాయ విచారణ జరిపి, ఏమైనా చిన్న పొరపాట్లు జరిగితే ఇంకోసారి ఇలాంటివి జరగకుండా హెచ్చరించాల్సింది పోయి, ఏకంగా చెక్ పవర్ ను ఆరు నెలల పాటు ఫ్రీజ్ చేయడం అంటే ఎస్సీ సర్పంచ్ అనే వివక్ష తప్ప మరొకటి కాదని సుంకేట పోశెట్టి అన్నారు.

అదే విధంగా ఎమ్మెల్యే అనుచర సర్పంచులపై వచ్చిన ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, దశరథ్ సర్పంచ్ పై ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఒకవేళ కల్లూరు సర్పంచ్ దశరథ్ అధికారులకు సమర్పించిన బిల్లులపై అధికారులు సంతకాలు చేసిన వాటిపై, అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. బిల్లులు పెట్టిన అధికారులను వదిలిపెట్టి, కేవలం సర్పంచ్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం వెనుక రాజకీయ కక్ష ఉందని ఆరోపించారు.

గ్రామంలో అభివృద్ధి పనులు నిలిచిపోతే నష్టపోయేది సామాన్య ప్రజలేనని, చెక్ పవర్ ఫ్రీజ్ చేయడం వల్ల గ్రామంలో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలు తదితర అత్యవసర పనులు ఆగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచ్ అధికారాలను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.

ఇకనైనా నిష్పక్షపాతంగా వ్యవహరించి, ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి పెంచి, మళ్లీ ఏదో విధంగా సర్పంచ్ చెక్ పవర్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేస్తామని, అవసరమైతే జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘం జాతీయ నాయకులు గంగాధర్ గైక్వాడ్, పాక్స్ చైర్మన్ సాయిరాం అంబేద్కర్, శంకర్ గోరెకర్, అనీల్ గురుకర్, బీవీఎం నాయకులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తుకు మన శ్రమే పునాది

## కార్మిక సంక్షేమం, సంస్థ విస్తరణే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- సింగరేణీయులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షల లేఖ**



**-హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 17:**
బతుకమ్మ, దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులకు ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సుస్థిర భవిష్యత్తు కోసం కొత్త గనుల సాధన, థర్మల్, సోలార్ రంగంలో బహుముఖ విస్తరణకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మారుతున్న బొగ్గు మార్కెట్‌లో పోటీని ఎదుర్కొంటూ సంస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భూగర్భ, ఉపరితల గనుల్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ కార్మికులు వెలికితీసే బొగ్గు తెలంగాణ విద్యుత్ అవసరాలకు, రాష్ట్ర అభివృద్ధికి చోదక శక్తి అని అన్నారు. ఎల్ నినో ప్రభావం వంటి వాతావరణ సవాళ్ల వేళ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా నిరంతరంగా జరిగేలా మరింత బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మారుతున్న బొగ్గు మార్కెట్‌లో ఇతర సంస్థలతో పోటీపడాలంటే నాణ్యమైన బొగ్గును సరసమైన ధరకు అందించడం, ఉత్పాదకత పెంచడం, అనవసర ఖర్చులను తగ్గించడం అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, యాజమాన్యం సమన్వయంతో పనిచేయాలని, యంత్రాలను పూర్తి పని గంటలు సమర్థంగా వినియోగించాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో భద్రతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని, ప్రతి కార్మికుడు క్షేమంగా ఇంటికి చేరడమే తొలి విజయమని స్పష్టం చేశారు. 137 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణిని భావితరాలకు మరింత బలంగా అందించేందుకు కొత్త గనుల సాధనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఒడిశాలోని నైనీ బొగ్గు గనికి అవసరమైన అనుమతులు సాధించి ఉత్పత్తి ప్రారంభించామని, తాడిచెర్ల-2 బ్లాక్‌కు మైనింగ్ లీజు పొందామని చెప్పారు. మణుగూరు ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్-2 డిప్ సైడ్ బ్లాక్‌ను వేలం ద్వారా దక్కించుకున్నామని, సత్తుపల్లి-3, కోయగూడెం-3 బ్లాక్‌లను తిరిగి సాధించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని వివరించారు. బొగ్గుతో పాటు విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, బంగారం, రాగి, ఇతర కీలక ఖనిజాల రంగాల్లోనూ సంస్థను విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి చర్యలు

కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఇటీవల నిర్వహించిన సమీక్షలో పలు ఆదేశాలు ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలను వేగవంతం చేయాలని, మారు పేర్లకు సంబంధించిన సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించాలని సూచించినట్లు చెప్పారు. సింగరేణి భూముల్లో అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు నెహ్రూ హౌసింగ్ కాలనీల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. శిథిలావస్థకు చేరిన క్వార్టర్ల స్థానంలో కొత్త నివాసాల నిర్మాణం, కార్మిక కాలనీల అభివృద్ధి, ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు, క్యాథ్ ల్యాబ్ సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టినట్లు వివరించారు. ఆరు నెలలకొకసారి సేఫ్టీ కిట్లు పంపిణీ చేయాలని, పెర్క్స్, అలవెన్సులపై ఆదాయపు పన్నుకు సంబంధించిన కార్మికుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించినట్లు పేర్కొన్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన రూ.1,754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం, అంటే సుమారు రూ.596 కోట్లను కార్మికులకు లాభాల వాటా బోనస్‌గా పంపిణీ చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన ప్రతి రెగ్యులర్ ఉద్యోగికి సగటున రూ.1,53,912 అందిందని, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లించినట్లు చెప్పారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా అందించడం వారి కృషికి ఇచ్చే గుర్తింపని అన్నారు.

"సింగరేణి విస్తరణకు అవసరమైన చొరవ తీసుకోవడం మా బాధ్యత. సంస్థను శ్రమతో, ఐక్యతతో అత్యుత్తమంగా తీర్చిదిద్దడం మీ వంతు. ఈ సంస్థను మన పూర్వీకులు కష్టపడి నిర్మించారు. దాన్ని కాపాడి, మరింత అభివృద్ధి చేసి భావితరాలకు అందించడం మనందరి ఉమ్మడి బాధ్యత" అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ లో ప్రముఖులందరూ పాల్గొనేలా చూడాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం సచివాలయంలో జరిగిన సమావేశంలో సమీక్షించారు. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలు, ముఖ్యంగా కీలక భాగస్వాములకు ఆహ్వానాలు పంపించడం, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడటంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి, అలాగే దానికి ముందస్తు కార్యక్రమాలుగా హైదరాబాద్‌లో ఈ నెల 24న, న్యూఢిల్లీలో ఈ నెల 29న నిర్వహించనున్న కార్యక్రమాలకు ఆహ్వానాల పంపిణీ స్థితిగతులను ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి ఆహ్వానాలు పంపించినట్లు అధికారులు ఆయనకు వివరించారు. ఏరోస్పేస్, అంతరిక్షం, రక్షణ రంగాలకు చెందిన సంబంధిత భాగస్వాములందరినీ ఈ రెండు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆహ్వానించాలని ప్రధాన కార్యదర్శి సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాల సాధనకు దోహదపడేలా ప్రముఖ పారిశ్రామిక ప్రతినిధులు, ఆయా రంగాల నిపుణులు, ఇతర ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.వివిధ దేశాల రాయబారులతో పాటు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కి ), అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్ ), కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ ) వంటి ప్రముఖ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులను, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను కూడా ఆహ్వానించాలని అధికారులకు సూచించారు.

ప్రముఖులందరూ కార్యక్రమాల్లో పాల్గొనేలా ఆహ్వానాల ప్రక్రియను పకడ్బందీగా, సమగ్రంగా చేపట్టాలని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు తమ బాధ్యతగా భావించి, సంబంధితభాగస్వాములతోసమన్వయంచేసుకుంటూ, ఆహ్వానితులభాగస్వామ్యాన్ని నిర్ధారించేందుకు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్, న్యూఢిల్లీలలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాలు నిర్దేశిత లక్ష్యాలను సాధించడంతో పాటు, పారిశ్రామిక రంగ ప్రముఖులు, అంతర్జాతీయ ప్రతినిధులు, ఇతర కీలక భాగస్వాముల మధ్య ఆశించిన స్థాయిలో పరస్పర భాగస్వామ్యం, చర్చలు జరిగేలా సూక్ష్మస్థాయి ప్రణాళికలు, సమర్థవంతమైన సమన్వయంఅవసరమని ఆయన పునరుద్ఘాటించారు.

# పోలవరంలో ముగిసిన విదేశీ నిపుణుల పర్యటన

## నాలుగు రోజుల్లో 40 గంటల పర్యటన..

**నిర్మాణ నాణ్యతలో నిర్లక్ష్యం వద్దు.. ప్రతి పరీక్షా ఫలితాన్ని నమోదు చేయాలి**
**నిపుణులను సత్కరించిన పీపీఏ సీఈఓ సంజీవ్ వోహ్రా**



**పోలవరం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
పోలవరం ప్రాజెక్టులో అంతర్జాతీయ నిపుణుల నాలుగు రోజుల పర్యటన ముగిసింది. ఈ నెల 14 నుంచి 17 వరకు ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించిన నిపుణులు.. కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ నిర్మాణ పనులు, నాణ్యతా నియంత్రణ పరీక్షలను పరిశీలించారు. గ్యాప్-1, 2 నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. నిర్మాణ నాణ్యత, పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నాలుగు రోజుల పర్యటనలో మొత్తం 40 గంటలపాటు ప్రాజెక్టు పనులపై దృష్టి సారించిన నిపుణులు.. 13 గంటలు క్షేత్రస్థాయి పరిశీలనకు, 27 గంటలు సమీక్షా సమావేశాలకు కేటాయించారు. రిచర్డ్ డొనెల్లీ, గ్లాన్‌ఫ్రాంకో డి సిక్కో, సీన్ హించ్‌బెర్గర్, డేవిడ్ పాల్ ఈ పర్యటనలో పాల్గొన్నారు. తొలి రెండు రోజులు కేంద్ర జలసంఘం డిజైన్స్ విభాగం చీఫ్ ఇంజినీర్ సరబ్జిత్ సింగ్ బక్షి, నేషనల్ వాటర్ సిస్టం డైరెక్టర్ పన్నీర్ సెల్వం, ఉప సంచాలకులు అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, సహాయ సంచాలకుడు హేమంత్ గౌతమ్.. సీఎస్ఎంఆర్ఎస్ శాస్త్రవేత్తలు షాహిద్ నూర్, ఎం.కె. బాషా, ఉదయ్ భాను చక్రబోర్తి, వ్యాప్కోస్ జనరల్ మేనేజర్ కేపీఎస్ త్యాగీ కూడా సమీక్షలు, క్షేత్రస్థాయి పరిశీలనల్లో పాల్గొన్నారు.

పీపీఏ సీఈఓ సంజీవ్ వోహ్రా, సభ్య కార్యదర్శి ఎం. రఘురాం, ఉప సంచాలకుడు ఏ. ప్రవీణ్, చీఫ్ ఇంజినీర్ ఎం. రమేష్‌కుమార్, సహాయ సంచాలకుడు సీహెచ్ సంజీవ్, రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ కె. నరసింహమూర్తి, చీఫ్ ఇంజినీర్ కె. శేషుబాబు, ఎస్ఈలు పి. రామచంద్రరావు, డి. తిరుమలరావు, ఈఈలు డి. శ్రీనివాస్, ప్రేమ్‌చంద్, కె. బాలకృష్ణమూర్తి, ఎంఈఐఎల్ జనరల్ మేనేజర్ ఏవీ గంగాధర్‌కుమార్, డీజీఎం మురళి పమ్మి, కోఆర్డినేటర్ ఠాగూర్ చంద్ పర్యటన, సమీక్షల్లో పాల్గొన్నారు. నాలుగు రోజుల పాటు జరిగిన సమీక్షా సమావేశాలకు వోహ్రా అధ్యక్షత వహించారు.

**గ్యాప్-1, 2 నిర్మాణాల పరిశీలన**

పర్యటనలో భాగంగా నిపుణులు ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌లోని గ్యాప్-1, 2 నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలోని నాణ్యతా నియంత్రణ పరీక్షా కేంద్రాలను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరీక్షలు జరిపి నిర్మాణ పనుల నాణ్యతను అంచనా వేశారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణం, పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసీఆర్ఎఫ్‌తో పాటు ఇతర నిర్మాణాల్లో సాంకేతికత వినియోగం బాగుందని పేర్కొన్నారు.

నాణ్యతలో రాజీ వద్దులి

పర్యటన చివరి రోజైన శనివారం ఉదయం 9 గంటలకు ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకున్న నిపుణులు.. పీపీఏ, రాష్ట్ర జలవనరుల శాఖ, ఎంఈఐఎల్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. తొలి మూడు రోజుల పర్యటనలో పరిశీలించిన అంశాలను వివరించారు. అనంతరం పీపీఏ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై తమ పరిశీలనలోని కీలక అంశాలను తెలియజేశారు. ప్రస్తుతం వర్షాలు అంతగా లేకపోవడంతో నిర్మాణ పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. అదే సమయంలో నాణ్యత విషయంలో ఎలాంటి అశ్రద్ధ చేయరాదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు అనుసరిస్తున్న నాణ్యతా పరీక్షల విధానాన్ని కొనసాగించాలని, ప్రతి చిన్న అంశాన్నీ రికార్డుల రూపంలో భద్రపరచాలని సూచించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో.. వచ్చే ఏడాది మార్చిలో మరోసారి పోలవరంలో పర్యటిస్తామని నిపుణులు సూచనప్రాయంగా తెలిపారు.

సమన్వయంతో పర్యటన విజయవంతం

విదేశీ నిపుణుల పర్యటనను పీపీఏ సీఈఓ సంజీవ్ వోహ్రా, రాష్ట్ర జలవనరుల శాఖ ఈఎన్‌సీ కె. నరసింహమూర్తి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. నిపుణులు అడిగిన ప్రశ్నలకు అధికారులు పూర్తిస్థాయిలో సమాచారం అందించారు. పర్యటనలో పాల్గొన్న అంతర్జాతీయ నిపుణులతో పాటు కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులను పీపీఏ సీఈఓ సంజీవ్ వోహ్రా శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. సంజీవ్ వోహ్రాను రాష్ట్ర జలవనరుల శాఖ ఈఎన్‌సీ కె. నరసింహమూర్తి సత్కరించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



# రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**యాదాద్రి భువనగిరి, అక్టోబరు16/ట్రైనెట్ న్యూస్:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని,శనివారం రోజు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన బతుకమ్మలతో కోర్టు ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా సమితి చైర్మన్ జి.సబిత హాజరయ్యారు. అలాగే ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. షిరీష,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి దంతూరి సత్తయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఏ. మజీద్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయస్థాన సిబ్బంది, పోలీసు అధికారులు ...

# రవీంద్రభారతిలో ఘనంగా వెన్నముద్దల బతుకమ్మ

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

**ఆడిపాడిన తెలంగాణ రెడ్డి సమితి మహిళలు**
**పూలను, ప్రకృతిని ప్రేమించే పండుగ బతుకమ్మ: ఏనుగు నరసింహారెడ్డి**



రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా శనివారం ఎనిమిదో రోజు 'వెన్నముద్దల బతుకమ్మ' వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రెడ్డి సమితికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. తంగేడు, గునుగు తదితర రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పూలను, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఎనిమిదో రోజు వెన్నముద్దలను నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయంలో విశిష్టమైనదని తెలిపారు. తెలంగాణ మహిళల ఐక్యతకు, రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న తొమ్మిది రోజుల సంబరాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు.

వేడుకల్లో మహిళలు, చిన్నారులు, వివిధ రంగాల కళాకారులు ఉత్సాహంగా







పాల్గొన్నారు. భాషా సాంస్కృతిక శాఖ సిబ్బంది, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# విభిన్న రంగాల ప్రముఖులకు విజయ ప్రతిభా పురస్కారాలు ప్రదానం





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 17 :**

శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళా నిలయం నిర్వహణలో రాబోయే విజయ దశమి పురస్కరించుకుని విభిన్న రంగాల ప్రముఖులకు బిజయ ప్రతిభ పురస్కార ప్రదానం సభ జరిగింది అధ్యాత్మిక వేత్త సంతోష్ శర్మ భరత నాట్య గురువు సుజాత లు అతిథులు గా పాల్గొని ఇరుముడి సినిమా లో నటించిన నటులు మహా దేవ్ మనోజ్ లక్ష్మీ నారాయణ సంగీత గురువులు శ్రీనివాస్, లక్ష్మి తదితరులకు పురస్కారాలు ప్రదానం చేశారు సినీ నిర్మాత బద్రి నాథ్ రాజకీయ ప్రముఖుడు వీర భోగ వసంత రాయలు తదితరులు తమ అభినందన తెలిపారు సురేందర్ కార్యక్రమ నిర్వహణ చేయగా సంస్థ అధ్యక్షులు పుష్ప లత స్వాగతం పలికారు తొలుత కళ్యాణ భార్గవి ఫణి దుర్గ, నట సాయి సుజాత తదితరులు శిష్య బృందం శాస్త్రీయ నృత్య అంశాలు ప్రదర్శించి ప్రశంస పొందారు





# పుష్పక విమానంపై గోవర్ధనగిరిధారిగా శ్రీ మలయప్పస్వామి దివ్య దర్శనం

## కొబ్బరి ఆకులతో అద్భుతంగా పుష్పక విమానం.. సంప్రదాయ పుష్పాలతో సుందర అలంకరణ



**తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 17:**

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన శనివారం సాయంత్రం పుష్పక విమానంపై రుక్మిణి, సత్యభామ సమేతంగా గోవర్ధనగిరిధారి శ్రీకృష్ణుని అలంకారంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు అభయమిచ్చారు. స్వామివారి దివ్యమంగళ రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మూడు సంవత్సరాలకు ఒకసారి అధిక మాసం సందర్భంగా నిర్వహించే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో పుష్పక విమానసేవను నిర్వహించడం విశేషం. వాహనసేవల అనంతరం స్వామి, అమ్మవార్లు సేదతీరే సంప్రదాయంలో భాగంగా ఈ సేవను నిర్వహిస్తారు.

**కొబ్బరి ఆకులతో అద్భుత పుష్పక విమానం**

కొబ్బరి చెట్ల ఆకులతో రూపొందించిన ఈ ప్రత్యేక పుష్పక విమానం 24 అడుగుల ఎత్తు, 15 అడుగుల పొడవు, 15 అడుగుల వెడల్పుతో, సుమారు ఒక టన్ను బరువు ఉంటుంది. వివిధ





రకాల సంప్రదాయ పుష్పాలతో దీనిని సుందరంగా అలంకరించారు. విమానానికి ఇరువైపులా శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ గరుత్మంతుడు, నాలుగు యుగాలకు చెందిన దేవతామూర్తుల రూపాలను తీర్చిదిద్దారు. వారంరోజుల శ్రమతో రూపుదిద్దుకున్న కళాఖండంతమిళనాడుకు చెందిన నిపుణులు, టీటీడీ గార్డెన్ విభాగం సిబ్బంది వారం రోజుల పాటు శ్రమించి ఈ అద్భుత పుష్పక విమానాన్ని సిద్ధం చేసినట్లు టీటీడీ గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. చెన్నైకి చెందిన దాత రాంప్రసాద్ భట్ ఈ పుష్పక విమాన రూపకల్పనకు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ







తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ మానవ హక్కుల కమిషన్‌లో ఘనంగా దుర్గాపూజ, బతుకమ్మ వేడుకలు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17 :**

దసరా పండుగను పురస్కరించుకొని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో శనివారం గృహకల్ప కాంప్లెక్స్, ఎం.జె. రోడ్, నాంపల్లి, హైదరాబాద్‌లో దుర్గాపూజ మరియు బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దుర్గాపూజలో అధికారులు, సిబ్బంది పాల్గొని, లోకకల్యాణం, శాంతి, సౌభాగ్యం ప్రజలందరి శ్రేయస్సు కోసం అమ్మవారి ఆశీస్సులు కోరారు. నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్, సభ్యురాలు – శివాడి ప్రవీణ, సభ్యుడు – డా. బి. కిషోర్, కమిషన్ కార్యదర్శి సీఈఓ లు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ షహాబుద్దీన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి. శ్రీనివాస్ రావు, పీఆర్వో రాములు, డీఎస్పీ, తదితర గెజిటెడ్ నాన్–గెజిటెడ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136